# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 24-04-2024 | సంపుటి: 17 | సంచిక: 44 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రములు అంత్యములు, వర్జ్యం అధ్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం

**ఓటు మాత్రం ఖచ్చితంగా వేయండి**
**ప్రజాస్వామ్య బలోపేతానికి పార్టీలు కృషిచేయాలి**
**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచన**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 23: ఏ పార్టీకి ఓటు వేయాలనుకుంటే ఆ పార్టీకి ఓటు వేయండి...కానీ ప్రజలంతా ఓటింగ్‌లో తప్పకుండా పాల్గొనండి అంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కోరారు. ఓటు అన్నది మన హక్కు అని, అది ప్రజాస్వామ్యాన్ని

మిగతా 2లో..

## నేటినుంచి కేసీఆర్ బస్సుయాత్ర

బస్సుకు తెలంగాణభవన్‌లో పూజలు




హైదరాబాద్,ఏప్రిల్23: బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర బుధవారం ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో కేసీఆర్ యాత్ర కొనసాగించబోయే బస్సుకు తెలంగాణ భవన్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గులాబీ శ్రేణులు పాల్గొన్నారు.

మిగతా 2లో..

## మే 7వరకు కస్టడీ

కేజ్రీవాల్, కవితలకు మరో 14 రోజుల రిమాండ్

కవిత కేసుపై నేడు మరోమారు విచారణ



న్యూఢిల్లీ,ఏప్రిల్23: దిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 2021-22 నాటి దిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ గత నెలలో ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్‌ను వేర్వేరు తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే

మిగతా 12లో..

# శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారు

కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ముఖ్యమంత్రినయ్యా

బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారు

70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగింది

కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

కొడంగల్,ఏప్రిల్23: శత్రువు చేతిలో డీకే అరుణ కత్తిలా మారారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ ప్రజల ఆశీర్వాదం వల్లే తాను తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. 33 వేల ఓట్ల మెజార్టీతో తనని గెలిపించారని తాను నామినేషన్ వేశాక ఒక్కసారి కూడా కొడంగల్ రాలేదని తెలిపారు. అయినా కొడంగల్ ప్రజలు తనని గుండెల్లో పెట్టుకుని చూశారని సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటనలో పేర్కొన్నారు. కేసీఆర్‌లా తాను ఫామ్ హౌస్‌కు పరిమితమవ్వలేదని రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రాలేదని కానీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి 5 సార్లు వచ్చానని అన్నారు. బీజేపీ- బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. 70 ఏళ్లలో పాలమూరుకు ఎంతో అన్యాయం జరిగందన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌లో ఎలాంటి పురోగతి లేదని చెప్పారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే కొడంగల్‌కు 5 వేల కోట్ల రూపాయల నిధుల తీసుకొచ్చామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 4 వేల కోట్ల రూపాయలతో మక్తల్-నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చామని.. దీంతో లక్షా 30 వేల ఎకరాలకు నీటిని ఇస్తామని అన్నారు. కృష్ణా జలాలను అడ్డుకున్నది డీకే అరుణ అని ఫైర్ అయ్యారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకుంది డీకే అరుణ అని అన్నారు. తనకు డీకే అరుణపై కోపం లేదని తెలిపారు. శత్రువు చేతిలో సురకత్తివై డీకే అరుణ పాలమూరు కడుపును పొడుస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేదని సీఎం రేవంత్ రెడ్డి డీకే అరుణపై విమర్శల వర్షం గుప్పించారు. పాలమూరు మీద సవతి ప్రేమ చూపించిన కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కమీషన్ల కోసం వాడుకున్నారని ఫైర్ అయ్యారు. ఐదేళ్లు తనకు అండగా ఉండండి వందేళ్ల అభివృద్ధి చేసుకుందామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేశామని.. పంద్రాగస్టులోపు రైతురుణ మాఫీ చేస్తామని తెలిపారు. తాను బాధ్యత తీసుకున్న రోజు రూ. 3900 కోట్ల లోటు బడ్జెట్ ఉందని 5 నెలల్లో రూ. 26 వేల కోట్లు అప్పు కట్టానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థ నష్టాల్లో ఉంటే ఆదుకున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డి హరీశ్ రావుకు సవాల్ విసిరారు.



## ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేస్తాం

రుణమాఫీ చేస్తే బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్ రద్దు చేస్తారా?

70 ఏళ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లాకు సిఎంగా అవకాశం వచ్చింది

ఈప్రాంతాన్ని 100 ఏళ్లకు సరిపడ అభివృద్ధి చేస్తా

మద్దూర్ లో కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

చేతి గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డి ఆత్మగౌరాన్ని కాపాడండి

చల్లా వంశీచందర్ రెడ్డి విన్నపం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్:23 నారాయణపేట జిల్లా మద్దూరు మండల కాంగ్రెస్ కార్యకర్త సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ ప్రజలు నాటిన వృక్షం పెరిగి పెద్దది అయి సీఎం స్థాయికి ఎదిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అవకాశాన్ని గతంలో 70 ఏళ్ల చరిత్రలో లేని అవకాశం జిల్లాకు వచ్చిందని వందేళ్ళ సరిపడా అభివృద్ధిని సాధించుకుందామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మద్దూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొడంగల్ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పార్టీలకతీతంగా జెండాలను అజెండాలను పక్కనపెట్టి అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

మిగతా 12లో..

## మరో రెండేళ్లలో ఇండియాలో బుల్లెట్ ట్రైన్

రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్23: సార్వత్రిక ఎన్నికల వేళ బుల్లెట్ ట్రైన్‌పై రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కొత్త కబురు చెప్పారు. మరో రెండేళ్లలో ఇండియాలో బుల్లెట్ ట్రైన్ పరుగులు పెట్టబోతుందని వెల్లడించారు. ఓ మీడియా సంస్థతో ఆయన మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. అహ్మదాబాద్-ముంబై మార్గంలో బుల్లెట్ రైళ్ల పనులు చాలా వేగంగా

మిగతా 12లో..



## నగరంలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

గౌలిగూడ నుంచి బందోబస్తు మధ్య ప్రారంభం

భారీగా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

గౌలిగూడ రామాలయం పూజల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్23: హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతీ ఏటా నిర్వహించే వీర హనుమాన్ శోభాయాత్ర సందడిగా ప్రారంభమైంది. గౌలిగూడలోని రామమందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర మొదలైంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామి ఆలయం వరకు ఈ యాత్ర కొనసాగనుంది. గౌలిగూడ రామ్ మందిర్ నుంచి కాచిగూడ, నారాయణ గూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, బన్సీలాల్ పేట్ మీదుగా తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ వరకు శోభయాత్ర సాగనుంది. దాదాపు 13 కిలో మీటర్ల మేర శోభాయాత్ర కొనసాగునుంది.

మిగతా 2లో..



## దేశ వ్యాప్తంగా మండిపోతున్న ఎండలు

ఉదయం నుంచే భగభగమండిపోతున్న భానుడు

ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం

భారత వాతావరణ శాఖ పలు హెచ్చరికలు జారీ



న్యూఢిల్లీ,ఏప్రిల్23: దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. బయటకు రావాలంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు భగభగమండిపోతున్నాడు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా మరికొన్ని హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే ఐదు రోజుల్లో దేశ వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఎండతో పాటు వేడి గాలులు వీస్తాయని తెలిపింది. ప్రధానంగా పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార□ండ్, బీహార్‌లోని పలు ప్రాంతాల్లో వేడి పరిస్థితులు కొనసాగుతాయని వెల్లడించింది. ఇక గాలిలో అధిక తేమ కారణంగా కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కర్నాటక, గోవా, కేరళ, పశ్చిమ బెంగాల్,

మిగతా 2లో..

## విద్యార్థులకు నేటి నుంచి వేసవి సెలవులు

జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం

హైదరాబాద్,ఏప్రిల్ 23: తెలంగాణలో నేటి నుంచి అంటే ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. దీంతో.. వేసవి సెలవులను హాయిగా ఎంజాయ్ చేసేందుకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. 50 రోజుల పాటు ఎంజాయ్ చేసేందుకు ప్లాన్ వేసుకున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో వన్ డే స్కూల్స్

మిగతా 2లో..

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**30న విడుదలకానున్న టెన్త్ ఫలితాలు**
**తెలంగాణ విద్యాశాఖ వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్ 23: తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాలను ఈ నెల 30న మంగళవారం విడుదల చేయనున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేస్తారు. ఈ మేరకు ఎస్ఎస్ సీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. తెలంగాణలో పదో తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి ఏప్రిల్ 2

మిగతా 2లో..

## మానేరు వాగుపై వంతెన నిర్మాణంలో లోపాలు

ఈదురుగాలులకే కూలిన వంతెన

అర్ధరాత్రి కూలడంతో తప్పిన ముప్పు



పెద్దపల్లి,ఏప్రిల్ 23: పెద్దపల్లి జిల్లాలో మానేరు వాగుపై నిర్మాణంలోని వంతెన కూలిపోయింది. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామం వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జ్ సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా కూలిపోయింది. అయితే, ఈదురు గాలుల బీభత్సానికే వంతెన కుప్పకూలినట్లు స్థానికులు చెబుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి బ్రిడ్జ్ పిల్లర్లు కుంగిపోయాయి. దీనికి తోడు రాత్రి ఈదురు గాలుల ప్రభావంతో బ్రిడ్జిపై ఉన్న గైడర్లు కింద పడిపోయాయి. నాసిరకమైన పనులు జరుగుతుండటంతోనే బ్రిడ్జ్ కూలిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి మధ్య

మిగతా 12లో..

## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం

**రఘురాంరెడ్డి నామినేషన్ దాఖలు**
**అధికారికంగా ప్రకటించకపోవడంతో సర్వత్రా చర్చ**

ఖమ్మం,ఏప్రిల్23: ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం రఘురాం రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రఘురాం రెడ్డి నామినేషన్ పత్రాలను అందజేశారు. అయితే ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించకపోయిన ప్పటికీ రఘురాం రెడ్డి

మిగతా 2లో..



## క్షమాపణ.. మీ ప్రకటనల పరిమాణంలో ఉందా?

**సుప్రీంకోర్టులో ప్రకటన చేసిన తర్వాత కూడా ప్రకటనలా?**

**విలేకరుల సమావేశం నిర్వహించడం ఏంటి?**

**రామ్‌దేవ్ బృందానికి సుప్రీంకోర్టు చురకలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్23: పతంజలి తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసు (పీటీఐ)పై విచారణ కోసం యోగా గురు రామ్ దేవ్ సుప్రీంకోర్టుకు వచ్చారు. తప్పుదోవ పట్టించే ప్రకటనలపై

మిగతా 12లో..



## స్పీకర్ రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కారు

బీజేపీ నేతలు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాధవిలత ఫిర్యాదు

హైదరాబాద్,ఏప్రిల్ 23: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ను కలిసి స్పీకర్‌పై బీజేపీ నేతలు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాధవి లత కంప్లైంట్ చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల్లో గెలువడానికి విపరీతమైన ప్రయత్నాలు చేస్తుందన్నారు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి.స్పీకర్ గడ్డం ప్రసాద్ రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి



మిగతా 2లో..

# సంపాదకీయం

## అసలు సమస్యలపై పలాయనవాదం !

ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారంలో ఉన్న పార్టీలే తమ నిజాయితీని నిరూపించుకోవాల్సి ఉంటుంటి. తాము అధికారంలో ఏయే మంచి పనులు చేశామో. ఎవరెవరనికి మంచి జరిగిందో..ప్రజలకు ఏ రకంగా మేలు జరిగిందో చెప్పాలి. కానీ ఈ ఎన్నికల్లో అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న మోడీ జిఎస్టీ, నిరుద్యోగం, ఉపాధి రంగాలపై ఎలాంటి ప్రభావం కలిగిందో వివరించడం లేదు. ప్రజలు ఈ రంగాల్లో ఎంతగా నష్టపోయారో చెప్పడం లేదు. కానీ కొత్త సమస్యలను తెరపైకి తెచ్చి లబ్ధిపొందే ప్రయత్నంలో ఉన్నారు. ఇందులో భాగంగా రెండు సమస్యలను తెరపైకి తెచ్చారు. ఇవి ఎంత వరకు లబ్ధి కలుగచేస్తాయనన్నది చూడాలి. ఇవి ఏ మేరకు బిజెపికి ఓట్లు తెచ్చి పెడతాయన్నది చూడాలి. ఇందులో కచ్చతీవు ద్వీపం ఒకటి కాగా...నాటి ప్రధాని మోన్మోహన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం మరోటి. ఈ రెంటినీ మోడీ ప్రస్తావిస్తూ ఓట్లకు పోతున్నారు. నిజానికి మంచి పాలన చేసి, దేశానికి మంచి జరిగివుంటే ఇంతగా రచ్చ చేయాల్సిన అవసరం లేదు. యాభైయేళ్ళక్రితం భారత్-శ్రీలంక మధ్య కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా పాక్ జలసంధిలోని కచ్చతీవు ద్వీపం శ్రీలంక అధీనంలోకి పోయింది. 1974జూన్‌లో ఇందిరాగాంధీ-సిరిమావో బండారునాయకే చేసుకున్న ఈ స్నేహపూర్వక ఒప్పందం మనదేశానికి భద్రతా పరంగా పెద్ద నష్టాన్ని చేకూర్చిందని ప్రధాని నరేంద్రమోదీ తొలిదశ ఎన్నికలకు మందు ప్రస్తావించారు. కొత్త సత్యాలు బయటపడుతున్నాయనీ, దేశానికి వ్యూహాత్మకంగా ముఖ్యమైన ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం గా పొరుగుదేశానికి కట్టబెట్టిందని ఆయన ట్వీట్లు చేశారు. తమిళనాడులో ఎలాగైనా కాలూనాలన్న బలమైన కాంక్ష వల్ల కాబోలు, కచ్చతీవుకు సంబంధించి ఏదో కొత్తగా బయట పడిందని మోదీ అన్నారు. కానీ, తమిళనాట డీఎంకె, అన్నాడీఎంకెలకు ఈ అంశం దశాబ్దాలుగా రాజకీయాస్త్రంగా ఉపకరిస్తున్నదే. తమిళ మత్స్యకారులమీద శ్రీలంక దాష్టీకం ప్రదర్శించినప్పుడల్లా తమిళనాడులో రాజుకొనే వేడి ఇదే. కచ్చతీవు అప్పగింత రాజ్యాంగవ్యతిరేకమని 2008లో జయలలిత సుప్రీంకోర్టులో కేసువేయడం, దానిని వెనక్కి తీసుకోవాలంటే యుద్ధం ఒక్కటే మార్గమని అటార్నీ జనరల్ పేర్కొనడం ప్రధానికి తెలియనివేమీ కావు. మోదీ తొలివిడత పాలనలో బంగ్లాదేశ్‌తో చేసుకున్న ఓ ఒప్పందంతో కాంగ్రెస్ ఈ కచ్చతీవు ఒప్పందాన్ని పోలుస్తోంది. భారతదేశానికి చెందిన 111 చిన్నాచితకా భూభాగాలను బంగ్లాదేశ్‌కు ఇచ్చేస్తూ, ఈ సరిహద్దుల ఒప్పందం కేవలం భూమికి పరిమితమైనది కాదని, రెండు హృదయాల కలయికని మోదీ వ్యాఖ్యానించిన విషయాన్ని కాంగ్రెస్ గుర్తుచేస్తూ ఎదురుదాడికి దిగుతోంది. పదేళ్ళపాలన తరువాత, సరిగ్గా లోక్‌సభ ఎన్నికలముందు కచ్చతీవుతో ముడిపడిన దేశసమగ్రత, భద్రత ప్రధానికి గుర్తురావడం విశేషం. ఇందిరా గాంధీ ఎంతో నిర్లక్ష్యంగా ఈ కీలకమైన ప్రాంతాన్ని లంకకు ఇచ్చేశారని బీజేపీ పెద్దలు రాద్ధాంతం చేయడం ఎన్నికల ఎత్తుగడగానే చూడాలి. దేశభద్రతకు అత్యతం ప్రాధాన్యం ఇస్తున్న మోడీకి కచ్చతీవు ఇంతకాలం గుర్తుకురాకపోవడాన్ని ఏమనుకోవాలి. కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలోకీ, ఇరకాటంలోకి నెట్టడానికి ప్రయత్నించ దంలో భాగమే అన్న విమర్శలపై సమాధానం రావాల్సి ఉంది. ఇక మరో విషయం దేశ సంపదను ఇతరులకు పంపిణీ చేస్తారని చేసిన వ్యాఖ్యలు. వాస్తవ సమస్యల నుండి దృష్టి మరల్చడానికి మోడీ కొత్త వ్యూహాలు పన్నుతున్నారని, విషపూరిత భాషతో ద్వేష ప్రసంగాలు చేస్తున్నారని, అయితే ఈ అబద్దాల వ్యాపారానికి ముగింపు దగ్గరకొచ్చిందని కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. ప్రజల సంపద అంతా చొరబాటు దారులకు కాంగ్రెస్ తిరిగి పంపిణీ చేస్తుందని ప్రధాని మోడీ రాజస్థాన్ ఎన్నికల ర్యాలీలో చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగగా, కాంగ్రెస్ కూడా భగ్గుమంది. ధరలు పెరుగుదల, నిరుద్యోగం ప్రముఖంగా ప్రస్తావిస్తూ తాజాగా కాంగ్రెస్ విడుదల చేసిన ప్రకటనను షేర్ చేస్తూ మోడీ ప్రస్తావించారు. ప్రధాని మోడీ అనేక సమస్యలపై విషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. ఒక చిన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పాలి. 1951 నుంచి ప్రతి పదేళ్ల కోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తుంటారు. దీనివల్ల షెడ్యూల్ కులాలు, తెగల జనాభా ఎంత ఉందో వాస్తవంగా తేలుతుంది. 2021లో జనాభా లెక్కలు జరగాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు జరగ లేదు. ఈ విషయంలో ప్రధాని ఎందుకు మౌనంగా ఉంటున్నారని కాంగ్రెస్ మరో విషయాన్ని లేవనెత్తింది. దీనిపై కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ప్రశ్నించారు. ఇది అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నాశనం చేయడానికే ఈ కుట్ర అని ఆయన ఆరోపించారు. ప్రధాని మోడీని ఓటమి భయం వెంటాడుతోందని, అందు కోసమే రెండు మతాల మధ్య చిచ్చు పెట్టే మాటలకు తెరలేపారని కాంగ్రెస్ నేతలు విరుచుకుపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను ముస్లింల కు పంచి పెడుతుందంటూ మోడీ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమైనవన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిందని, ఏ నాడూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోలేదని పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు ఎన్నికల వేళ ప్రజలకు సంబంధం లేని రెండు విషయాలపై చర్చ సాగదీస్తున్నారు. పదేళ్లుగా అధికారం లేక చేవచచ్చిన కాంగ్రెస్‌ను మోడీ ఎందుకు ఇంకా వెన్నాడుతున్నారన్నదే సమస్య. ప్రజలకు మంచి చేస్తే మంచి గురించి చెప్పాలి. కానీ ఏనాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మోడీ ప్రస్తావించడం లేదు. తాను చేసిందే అంతా మంచి అనే భావనలో ఉన్నారు. అందుకే ఏదో భయం ఆవరించి ఉంటుందని కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఈ క్రమంలో ప్రజలు కూడా ఎవరేంటో పరిశీలించుకునే అవకాశం ఉంది.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

వరకూ జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 2,57,952 మంది బాలురు కాగా.. 2,50,433 మంది బాలికలు. ఏప్రిల్ 3 నుంచి జవాబు పత్రాల స్పాట్ వాల్యూయేషన్ పక్రియ మొదలైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తైంది. రాష్ట్రంలో 11 జిల్లాల్లోని 19 కేంద్రాల్లో ఈ వ్యాల్యూయేషన్ పక్రియ చేపట్టారు. అయితే.. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షలు తొందరగా ప్రారంభమైన విషయం తెలిసిందే. అలాగే.. ఫలితాలు కూడా కొంత ముందుగానే విడుదల చేస్తున్నారు. అటు, తెలంగాణ ఇంటర్ ఫలితాలు ఈ నెల 24న ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ఇంటర్ విద్యా మండలి కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయనున్నట్లు ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి శ్రుతి ఓజా తెలిపారు. ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ పరీక్షల ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు దాదాపు 9,80,978 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో.. 4,78,527 మంది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా.. 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. ఇక ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరం 48,277 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 46,542 మంది విద్యార్థులు ఉన్నారు.

## చిరు జల్లులతో తడిసి ముద్దైన ఢిల్లీ

### పలు చోట్ల వర్షం.. ఒక్కసారిగా మారిన వాతావరణం

న్యూఢిల్లీ,ఏప్రిల్23: దేశ రాజధాని ఢిల్లీలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. చిరు జల్లులతో నగరం తడిసి ముద్దైంది. చల్లని గాలులతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. దీంతో ఢిల్లీ ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందారు. గత కొద్ది రోజులుగా వేడి గాలులతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మంగళవారం సాయంత్రం హఠాత్తుగా మబ్బులు కమ్ముకున్నాయి. దీంతో పలు చోట్ల వర్షం కురిసింది. రాజధాని ప్రాంతం ఒక్కసారి చల్లబడడంతో ప్రజలు బయటకు వచ్చి ఉల్లాసంగా గడిపారు. ఢిల్లీలో ఇటీవల గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటింది. వేసవి కాలం ప్రారంభమైన దగ్గర నుంచి వేడిగాలులతో పౌరులు ఆందోళన చెందుతున్నారు. ఉష్ణోగ్రతల పెరుగుదల ప్రభావంతో మెట్రో వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఇలాంటి సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో తేలికపాటి వర్షం కురిసింది. ఆర్కేపురంలో గాలులతో పాటు వర్షం కురిసింది. భారత వాతావరణ శాఖ ఇటీవల అనేక రాష్ట్రాలకు ముఖ్యంగా తూర్పు భారతదేశంలోని హీట్‌వేవ్ హెచ్చరికను జారీ చేసింది. అంతేకాకుండా రాబోయే ఐదు రోజుల్లో దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో వేడి తరంగాలు ఉండవచ్చని పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కసారిగా చిరు జల్లులు పడడంతో ఢిల్లీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## స్పీకర్ రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కారు

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, కాంగ్రెస్ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి స్పీకర్ పాల్గొన్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలువడానికి అన్ని అబద్దపు ప్రచారాలను చేస్తుందని ఆయన అన్నారు. గ్యారెంటీల ముసుగులో ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇచ్చిన ఏ గ్యారెంటీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని, బీఆర్ఎస్ తన పదేళ్ల హయాంలో ప్రజలను మోసం చేసిందని ఆయన పేర్కొన్నారు. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని ప్రేమేందర్ రెడ్డి అన్నారు. ప్రజలు నరేంద్ర మోడీ మరోసారి గెలవాలని కోరుకుంటున్నారని, ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ స్పీకర్ ను కూడా వాడుకుంటుందన్నారు.

## దేశ వ్యాప్తంగా మండిపోతున్న ఎండలు

మొదటిపేజీ తరువాయి..

బీహార్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించింది. ఏప్రిల్ 23 తేదీలో తూర్పు మధ్యప్రదేశ్‌లో రాత్రి ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. అయితే రాత్రి పూట ఉష్ణోగ్రత ప్రమాదకరమని.. శరీరం చల్లబడేందుకు అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఎనిమిది రోజుల పాటు వేడి తరంగాలు ఉండే అవకాశం ఉందని ఐఎండీ చెప్పింది. సాధారణంగా నాలుగు నుంచి ఎనిమిది రోజులతో పోలిస్తే మొత్తం ఏప్రిల్-జూన్ కాలంలో 10 నుంచి 20 రోజుల పాటు వేడిగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 6.4 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నప్పుడు తీవ్రమైన వేడి తరంగాలు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్, గుజరాత్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, విదర్భ, మరఠ్వాడా, బీహార్, జార□ండ్‌లలో ఎక్కువ వేడి తరంగాలు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో పాటు రానున్న మూడు రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటుందని ఐఎండీ పేర్కొంది.

## నగరంలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

మొదటిపేజీ తరువాయి..

శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. మరోవైపు శోభాయాత్రకు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీస్‌తో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఆక్టోపస్ పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. దాదాపు 44 చోట్ల ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నామని.. ప్రత్యామ్నాయ మార్గాలు వెళ్లాలని పోలీసులు సూచించారు. జై హనుమాన్.. జై శ్రీరామ్ అంటూ భక్తుల నినాదాలతో శోభాయాత్ర కొనసాగుతోంది. గౌలిగూడ మందిర్ నుంచి శోభాయాత్ర ప్రారంభమైంది. గౌలిగూడ నుంచి సికింద్రాబాద్ తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ వరకు యాత్ర సాగనుంది. దాదాపు 13 కిలోమీటర్ల మేర యాత్ర సాగనుంది. శోభాయాత్రను పురస్కరించుకుని గౌలిగూడ రామ మందిర్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , ఎమ్మెల్యే రాజాసింగ్ , మాజీమంత్రి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అయోధ్యలో రాంమందిర నిర్మాణం తర్వాత వచ్చిన మొదటి హనుమాన్ జయంతిని దేశవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో చేసుకుంటున్నారన్నారు. 550 ఏళ్ళ తర్వాత రాం మందిర్‌లో దివ్యమైన రాముణ్ణి ప్రతిష్టించుకున్నామని తెలిపారు. ప్రతీ ఏడాది లాగే ఈ ఏడాది వైభవంగా హైదరాబాద్‌లో హనుమాన్ శోభాయాత్ర జరుగుతుందన్నారు. రాముడు దేశంలోని 140 కోట్ల మందికి దేవుడన్నారు. అందరూ శ్రీరామ చంద్రుణ్ణి దర్శించుకోవచ్చని వెల్లడించారు. ప్రతీసారి లాగే ఈసారి గ్రాండ్‌గా హనుమాన్ శోభాయాత్ర జరుగుతోందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. తనపై కావాలని పోలీసులు కేసులు పెట్టారని మండిపడ్డారు. శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా సుల్తాన్ బజార్, అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో అక్రమ కేసులు పెట్టారన్నారు. పోలీసులు శోభాయాత్రను లేట్ చేశారని.. తనకేమీ కేసులు కొత్తకాదన్నారు. దేశం కోసం ధర్మం కోసం పని చేస్తున్నానని ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో "హనుమాన్ చాలీసా" విన్నా నేరమే

### మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేది కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శలు

టోంక్,ఏప్రిల్23: కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్రమోడీ విమర్శల దాడిని పెంచారు. రాజస్థాన్ టోంక్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఒకరు తమ మత విశ్వాసాలను అనుసరించడం కూడా కష్టంగా ఉండేదని అన్నారు. ఆ పార్టీ హయాంలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరమే అని ఆరోపించారు. దేశం మొత్తం హనుమాన్ జయంతి జరుపుకుంటున్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల రాజస్థాన్ బస్వారా ర్యాలీలో 'సంపదని పంచడం'పై తాను



చేసిన వ్యాఖ్యల్ని ప్రధాని మోడీ మరోసారి ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్, ఇండియా కూటమికి కోపం తెప్పించాయని, వారు ప్రతీచోట నరేంద్రమోడీని విమర్శించడం ప్రారంభించారని అన్నారు. బెంగళూర్‌లో ఇటీవల ఓ షాప్ కీపర్ హనుమాన్ చాలీసా వింటున్న క్రమంలో మరో వర్గానికి చెందిన యువకులు తీవ్రంగా కొట్టారు. దీనిని ప్రస్తావిస్తూ ప్రధాని మాట్లాడారు. " ఒక పేదవాడు తన చిన్న దుకాణంలో హనుమాన్ చాలీసా వింటూ కూర్చున్నాడు. అతడిని రక్తం కారేలా కొట్టారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడుపుతోంది." అని అన్నారు. "అయోధ్య రామ మందిర ఆహ్వానాన్ని తిరస్కరించారు కాబట్టి, వారి సహాయకులు, అనుచరులు హనుమాన్ చాలీసా వింటున్న ప్రజల్ని సులభం కొట్టవచ్చు." అని చెప్పారు. మీ సంపదను లాక్కుని ఎంపికైన వ్యక్తులకు పంచేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందనే సత్యం దేశం ముందుందని చెప్పారు. "రెండు మూడు రోజుల క్రితం, నేను కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలరు, బుజ్జగింపు రాజకీయాలను బయటపెట్టాను. ఇది కాంగ్రెస్, ఇండియా కూటమిని కోపం తెప్పించింది. వారు ప్రతీ చోట ప్రధాని మోడీని దుర్వినియోగం చేయడం ప్రాంరభించారు. నిజాలకు కాంగ్రెస్ ఎందుకు భయపడుతోంది..?" అని ప్రధాని మోడీ అన్నారు. తాను చేసిన 90 సెకన్ల ప్రచారం కాంగ్రెస్‌లో భయనాన్ని పెంచిందని అన్నారు. మీ ఆస్తుల్ని లాక్కుని ప్రత్యేక వ్యక్తులకు పంచడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందనే సత్యాన్ని చెప్పానని అన్నారు. చివరకు వారు మన తల్లులు, సోదరీమణుల బంగారాన్ని, మంగళసూత్రాలను కూడా వదిలిపెట్టబోరని నిన్న అన్నారు. ప్రజల సంపదపై సర్వే చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో రాసి ఉందని, సంపదపై ఎక్స్‌రే చేస్తామని కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రసంగంలో చెప్పారని, మోడీ రహస్యాన్ని బయటపెట్టడానే మీ రహస్య ఎజెండా బయటపడిందని మీరు భయపడుతున్నారని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒకరి విశ్వాసాన్ని అనుసరించడం కష్టమని ప్రధాని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో హనుమాన్ చాలీసా వినడం కూడా నేరంగా మారిందని ఆయన అన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మన సైనికులకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలు జరిగేది కాదని నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే దేశంలో ఎక్కడో ఒక చోట బాంబు పేలుళ్లు జరిగేవన్నారు. రాజస్థాన్ లో వరుస పేలుళ్ల నిందితులను కాంగ్రెస్ కాపాడి పాపానికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే అవినీతికి కొత్త మార్గాలను అన్వేషిస్తుంది.. కాంగ్రెస్ హయాంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు రాజస్థాన్ నెంబర్-1 స్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. అలాగే, తనకు దేశ ప్రజలందరి ప్రేమ, ఆశీస్సులు, ఉత్సాహం లభించాయని ప్రధాని మోడీ చెప్పారు. ఈ రోజు హనుమాన్ జయంతి శుభ సందర్భంగా.. ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని నరేంద్ర మోడీ వెల్లడించారు.కాగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులు, వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను విచ్ఛిన్నం చేసి వారి ప్రత్యేక ఓటుకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుకున్నారని ప్రధాని మోడీ తెలిపారు. అయితే, రాజ్యాంగం దానికి పూర్తిగా వ్యతిరేకం అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ హక్కును మత ప్రాతిపదికన ముస్లింలకు ఇవ్వాలని ఇండియా కూటమి కోరుతుంది.. కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలకు.. దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు రిజర్వేషన్లు రద్దు చేయడం గానీ, మతం ఆధారంగా విభజించడం గానీ కుదరదు అని ప్రధాని మోడీ తెలిపారు.

## విద్యార్థులకు నేటి నుంచి వేసవి సెలవులు

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతున్న సంగతి తెలిసిందే%ా% తెలంగాణలో మార్చి 15 నుంచి హాఫ్ డే స్కూల్స్ ప్రారంభంకాగా నేటితో ముగియనున్నాయి. దీంతో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు రేపటి నుంచి (ఏప్రిల్ 24 నుంచి) జూన్ 11 వరకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు నిన్న అంటే సోమవారం జరిగింది. పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ఆన్ లైన్ ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చారు. రేపటి నుంచి (ఏప్రిల్ 24 నుండి) జూన్ 11 వరకు విద్యార్థులకు దాదాపు 50 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఆ తర్వాత జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. ఈ మేరకు అధికారులు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు.ఇంటర్ కాలేజీల విషయానికొస్తే.. ఇంటర్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మార్చి 30 నుంచి కాలేజీలకు సెలవులు ప్రకటించింది. ఈ సెలవులు మార్చి 30 నుండి మే 31 వరకు ఉంటాయి. అంటే వారు సుమారు రెండు నెలల పాటు సెలవులను ఆనందిస్తారు. జూన్ 1న కాలేజీలు పునఃప్రారంభమవుతాయి.ఏపీలో కూడా ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఇంటర్ కాలేజీ విద్యార్థులకు ఇప్పటికే సెలవులు ప్రారంభమయ్యాయి. మే 31 వరకు ఇవి కొనసాగనున్నాయి.జూన్ 1 నుంచి కాలేజీలు పున:ప్రారంభం కానున్నాయి.ఇప్పటికే రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మే నెలకు ముందే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. జూన్ మూడో వారం వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అదే జరిగితే.. పాఠశాలలకు వేసవి సెలవులు పొడిగించే అవకాశం ఉందని, అప్పటి పరిస్థితిని బట్టి అధికారులు నిర్ణయం తీసుకుంటారు.

## ఏ పార్టీకి ఓటు వేయాలో మీ ఇష్టం

మొదటిపేజీ తరువాయి..

నిలుపుతుందని అన్నారు. అన్ని రాజకీయపార్టీలు ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ వేరిఫై చేసుకోవాలని, ఓటు ఉందా లేదా అన్ని సిరచూసుకోవాలన్నారు. వెంకయ్యనాయుడు నివాసంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ స్వీకరించిన వెంకయ్య నాయుడును ఢిల్లీలోని తెలుగు సంఘాలు, ప్రముఖులు, జర్నలిస్టులు అభినందించారు. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ... తాను చేసిన సేవలను గుర్తించి కేంద్రం పద్మ విభూషణ్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉ



పరాష్ట్రపతిగా పనిచేసిన తరువాత మళ్ళీ రాజకీయాల్లోకి రావడం మంచిది కాదని భవించా.. అందుకే రాలేదని తెలిపారు. ఇకపై ప్రజలతో ఉంటా అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను, ఇతర అంశాలను నిన్న కూడా ప్రధానితో చర్చించినట్లు చెప్పారు. ఇకపై పార్టీ రాజకీయాల్లోకి వెళ్ళనని తేల్చిచెప్పేశారు. సాధారణ రాజకీయాల గురించి స్పందిస్తూ ఉంటానని తెలిపారు. వచ్చే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్నారు. కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐఎం అనేక సంస్థల కార్యక్రమాల్లో పాల్గొంటానన్నారు. ప్రజా జీవితంలో ప్రతిఒక్కరు యాక్టివ్ గా ఉండాలని.. ఎవరి పని వారు సక్రమంగా చేయడమే దేశ భక్తి అని చెప్పుకొచ్చారు. నేతలు పార్టీలు మారడం ట్రెండ్‌గా మారిందని.. ఇది డిస్టబ్రింగ్ ట్రెండ్ అని వ్యాఖ్యలు చేశారు. పదవికి రాజీనామా చేసి ఏ పార్టీలో అయినా చేరొచ్చన్నారు. పదవులకు రాజీనామా చేయకుండా పార్టీలు మారి నేతలను విమర్శించడం సరికాదన్నారు. యాంటీ డిఫెక్షన్ లా ను బలోపేతం చేయాలని తెలిపారు. రాజకీయపార్టీలు ఏం చేయగలుగుతారో అవే మేనిఫెస్టోలో హామీలుగా ఇవ్వాలని సూచించారు. చెట్లకు డబ్బులు కాయవనేది వాస్తవమన్నారు. తాను ఉచితాలకు వ్యతిరేకమన్నారు. విద్య, ఆరోగ్యం ఉచితంగా ఇవ్వాలని.. ప్రజలు కూడా ఉచితాలను ప్రశ్నించాలని అన్నారు. అసభ్యంగా మాట్లాడేవారు, అవినీతి పరులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. పార్టీకి నేనిచ్చే స్థానం నా జీవితంలో మారదు. ఆర్టికల్ 370 రద్దు నేను రాజ్యసభ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆమోదం పొందడం జీవితంలో గొప్ప అంశం. లోక్‌సభలో మెజారిటీ ఉన్నా మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభను వాయిదా వేయకుండా నడిపించా. శాంతియుతంగా చర్చల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందింది. రాజకీయ పార్టీలు వారి సభ్యులను పార్లమెంట్ ప్రొసీడింగ్స్ సరిగా జరిగేలా ట్రెయిన్ చెయ్యాలి. దేశం రోజు రోజుకు ముందుకు వెళ్తుంది. ప్రపంచం భారత్ వైపు చూస్తోంది. శత్రు దేశాలు భారత్‌ను చూసి ఓర్చుకోలేక పోతున్నాయి.

## నేటినుంచి కేసీఆర్ బస్సుయాత్ర

మొదటిపేజీ తరువాయి..

బుధవారం 24 నుంచి వరుసగా 17 రోజుల పాటు సాగే ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సు యాత్ర కొనసాగుతుంది.



మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లో కూడా కేసీఆర్ బస్సు యాత్ర చేయాలంటూ వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ వస్తున్నది. అయితే, సమయం తక్కువగా ఉండటం, ఎండ వేడి దృష్ట్యా కొన్ని నియోజకవర్గాల్లోనే బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రామసహాయం

మొదటిపేజీ తరువాయి..

ఆ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. నామినేషన్ దాఖలు చేసిన రఘురాం రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడు. అయితే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చెక్ పెట్టేందుకు మంత్రి పొంగులేటి మైండ్ గేమ్ పాలిటిక్స్ చేస్తున్నారని నిపుణులు పేర్కొంటున్నారు. తన భార్య నందిని కాకుంటే రాయల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వాలని భట్టి డిమాండ్ చేసినట్లు సమాచారం. తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇవ్వకుంటే రఘురాం రెడ్డికి ఇవ్వాలని మంత్రి పొంగులేటి కాంగ్రెస్ చీఫ్ వద్ద డిమాండ్ చేసినట్లు సమాచారం.ఈ ఒక్క సీటుతో మంత్రి పొంగులేటి సీఎం రేవంత్‌రెడ్డికి చెక్ పెట్టారని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ సీటు విషయంలో మొదటి నుంచి ఎంతో పట్టుదలతో ఉన్న పొంగులేటి చివరికి తన పంతం నెగ్గించుకున్నారనే చర్చ జరుగుతోంది. పొంగులేటి కుటుంబసభ్యులకు టికెట్ రాకుండా అడ్డుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంతగానో ప్రయత్నించినట్టు పార్టీ అంతర్గత వర్గాల సమాచారం. అయినప్పటికీ వాళ్లందరి అభిప్రాయాన్ని కాదని అధిష్ఠానం పొంగులేటి వియ్యంకుడికి టికెట్ ఇవ్వడం రాష్ట్ర పార్టీలో సీఎం రేవంత్‌రెడ్డి ఏకఛత్రాధిపత్యానికి చెక్ పెట్టడమేనని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామం సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ భవిష్యత్‌కు ఓ హెచ్చరిక లాంటిదనే చర్చ జోరుగా జరుగుతున్నది.



## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వాల్ పోస్టర్ల విడుదల

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 23, (ప్రజా జ్యోతి): ఆర్కేపీ సిహెచ్పి లో మంగళవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో మేడే వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఎఐటియుసి



యూనియన్ ఎప్పుడు ముందుండి పోరాడుతుందని అన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదమని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా నాయకులు మిట్టపల్లి పౌల్, ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, కమిటీ సభ్యులు నరేంద్ర, రాజమౌళి, నాగరాజు, సీతారామరావు, కృష్ణస్వామి, చంద్రు, కిషోర్, బొంద్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

మందమర్రి , ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి) : మందమర్రి ఏరియాలో ఏజెన్సీ చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్ అన్నారు. మంగళవారం



మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఏరియాలో ఏజెన్సీ చట్టాలను గత పాలకులు, అధికారులు నిర్వీర్యం చేశారని ఆరోపించారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో సమస్యలకు పరిష్కారం చూపాలని దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. గత ప్రభుత్వం వహించిన నిర్లక్ష్య వైఖరికి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం 1/70 చట్టాన్ని పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురావాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూన సత్యనారాయణ, కూన వెంకటి, కూన రాంబాబు, కూన తిరుపతి, కూన గోపాల్, దైనేని రాజేశ్వరి పాల్గొన్నారు.

## మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకోవాలి

మందమర్రి , ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి) : సింగరేణి సంస్థలో పని చేసి రిటైర్ అయ్యి సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ(నాన్ ఎగ్జిక్యూటివ్) మెడికల్ కార్డు కలిగి ఉన్న మాజీ ఉద్యోగులు వారి భార్యలు సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకోవాలని మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్ తెలిపారు. రెన్యువల్ కొరకు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో లైవ్ సర్టిఫికేట్ సమర్పించడం జరుగుతుందని, కానీ దాదాపు 1066 మంది మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు గత నవంబర్ నెల నుండి ఇప్పటి వరకు వారి మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించలేదని, కార్డు రెన్యువల్ చేసుకోకపోవడం వల్ల వారి మెడికల్ కార్డు సేవలు నిలిపివేయబడ్డాయని తెలిపారు. మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించని మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు ఆన్లైన్ ద్వారా లైవ్ సర్టిఫికెట్ సమర్పించి వారి మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకుని అత్యవసర వైద్య సేవలు పొందాలని సింగరేణి యాజమాన్యం తెలిపింది.

## నిర్మల్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

నిర్మల్ ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లాలోని. లక్ష్మణ చందా, మామడ మండలలో గల తిర్





పెల్లి,అనంతపేట్ మరియు నల్దుర్తి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంటు ఎన్నికల ప్రచారం నిరహించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు ధనసరి అనసూయ(సీతక్క) , మాజీ కేంద్ర మంత్రి వర్యులు వేణుగోపాల చారి , పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి ఆత్రం సుగుణ , జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు , జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ,న్యాయవాది శ్రీమతి అల్లూరి కృష్ణవేణి , జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,సారంగాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దశరథ రాజేశ్వర్ , నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

### ఆలయంలో బాల్క సుమన్ పూజలు

మందమర్రి , ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి) : మందమర్రి ఏరియా కేకే 5 గనిపై మంగళవారం పెద్దపెల్లి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి లతో కలిసి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ ను కెసిఆర్ ఆశీర్వదించి వారిని పార్టీ పరంగా నిలబెట్టడం జరిగిందన్నారు. చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కేకే 5 గని పై ఈరోజు కార్మికులందరినీ కలిసి ఓట్లు అభ్యర్థించడం జరిగిందన్నారు. కొప్పుల ఈశ్వర్ మొదటి నుండి కార్మిక నాయకుడిగా కార్మికుడిగా అందరికీ సుపరిచితులుగా రాజకీయ నేపథ్యం ఉన్న వ్యక్తిగా ఉద్యమాలు చేసినటువంటి వ్యక్తిగా అదేవిధంగా చీఫ్ విప్ గా ఎమ్మెల్యేగా మంత్రిగా పాలనాపరమైనటువంటి అనుభవం ఉన్న వ్యక్తిగా రేపటి రోజున కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచడానికి ఎంత దూరమైన పోవడానికి సిద్ధంగా ఉంటారు కాబట్టి సింగరేణి కార్మికులు వారిని గెలిపించాలన్నారు. కోల్ బెల్ట్ వ్యాప్తంగా మొత్తం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఓడిపోయినా కూడా ప్రజాక్షేత్రంలో కార్మికుల పక్షాన నిలబడి



పోరాడుతామన్నారు. అదేవిధంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వం అని, సింగరేణిలో బొగ్గు దొరకకుంటే ఆస్ట్రేలియా నుంచి బొగ్గును దిగుమతి చేసుకోండి అని ప్రభుత్వానికి లేఖ రాసినటువంటి బిజెపికి బుద్ధి చెప్పాలన్నారు. సౌమ్యుడు నిస్వార్థపరుడు కార్మికుడు అన్నిటికన్నా ముఖ్యంగా గోదావరిఖని బిడ్డ కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం



పాల చెట్టు ఏరియాలో గల శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మందమర్రి పట్టణంలోని పాత బస్ స్టాండ్ ఏరియాలో వాడవాడలా తిరుగుతూ కొప్పుల ఈశ్వర్ ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు, పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో మేమున్నామని గుర్తించండి

- అధికారులు, నాయకుల తీరుపై అసహనం రాజారం గ్రామ ప్రజలు
- తమ గ్రామానికి మౌలిక వసతులు కల్పించకుంటే ఎన్నికలు బహిష్కరిస్తామంటూ హెచ్చరిక

ప్రజాజ్యోతి ఏప్రిల్ 23(చెన్నూరు) కోటపల్లి మండలంలోని రాజారం గ్రామ ప్రజలు అధికారులు, నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తామంటూ ప్రకయించగా, జిల్లాలో



సంచలనంగా మారింది. ఐదు వందలకు పైగా గడపలున్న తమ గ్రామంలో నేటికీ మౌలిక వసతులు కరువయ్యాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ నాయకులు ఓట్లు అడిగేందుకు మాత్రమే వచ్చి, ఎన్నికల అనంతరం తమ గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. గత యాభై ఏళ్లుగా కనీస రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రాణాపాయ పరిస్థితులు వాటిల్లిన క్రమంలో అంబులెన్స్ కు దారు లేక పలుమార్లు మరణాలు కూడా సంభవించినట్లు వారు పేర్కొన్నారు. గ్రామంలోని పిల్లలు ఐదవ తరగతి దాటిదే ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న బబ్బరుచెల్క గ్రామానికి కాలి నడకన వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటుందని, తమ గోడును పలుమార్లు నాయకుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని,



నాయకుల తీరుపై అసహనంతోనే గ్రామంలో ఎన్నికలు బహిష్కరించాలనే సమిష్టిగా నిర్ణయం తీసుకున్నామని, తమ గ్రామానికి మౌలిక వసతులు కల్పించేవరకు ఓటు వేయబోమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం, నాయకులు తమ గ్రామాన్ని సందర్శించి, తమ గ్రామ సమస్యలను పరిష్కరించాలని, కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వస్తే అధికారులను సైతం గ్రామంలోకి రానివ్వబోమని హెచ్చరించారు.

## ఘనంగా అభయాంజనేయ జయంతి వేడుకలు

నేరడిగొండ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ): మండలంలోని ఆయా గ్రామాలలోని కుప్టీ,కుమారి, తర్లం తేజపూర్, బుద్ధికొండ,





వడూర్, వాంకిడి, రాజురా, కోరిటికల్, లక్కంపూర్,లింగట్ల,హనుమాన్ మందిరాలలో ఘనంగా ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను భక్తి ప్రవర్తనతో భజన కీర్తనలతో గ్రామ గ్రామాన నిర్వహించడం జరిగిందని హనుమాన్ భక్తులు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని తన మొక్కులు చెల్లించారు. అన్నదాన వితరణ కార్యక్రమాలు చేసిన అనంతరం పురవీధుల గుండా హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించి హనుమాన్ నామస్మరణలతో భజ భజంత్రీలతో నాట్యం చేస్తూ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెంట వెంకటరమణ, ఎంపీపీ రాథోడ్ సజన్, నాయకులు అల్వే శేఖర్, రాథోడ్ రవీందర్, నారాయణస్వామి, సతీష్,ఆంజనేయ స్వామి భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు,వీరి వెంట పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలు తెరిచేలోపు అన్ని పనులు పూర్తి చేయాలి

నిర్మల్ ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి ) మామడ మండలంలోని కొత్త లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ ఆశీష్





సాంగ్వాన్, జిల్లా విద్యాశాఖాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి మరియు పంచాయతీరాజ్ శాఖ ఈ.ఈ. శంకరయ్య ల తో కలిసి తనిఖీ చేసి, కేటాయించిన అన్ని పనులను పాఠశాలలు తెరిచే లోపు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో కేటాయించిన అన్నీ పనులను, ఆయా పాఠశాల పరిధిలోని మండలాల ఏఈలు క్షేత్ర స్థాయిలో మరొకసారి పరిశీలించి, పాఠశాలల అవసరాల మేరకు, అత్యవసరమైన పనులను నిర్ణయించి, వాటిని మాత్రమే పూర్తి చేయాలని ఇంజనీర్లకు ఆదేశించారు. కొత్త లింగంపెల్లి ప్రాథమిక పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్తు మరియు మరుగుదొడ్ల మరమ్మత్తు పనుల నిమిత్తం మొత్తం 1,97,000 రూపాయలు అవసరం అని నిర్ణయించి, పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికే 25% నిధులు 47,000 రూపాయలు పాఠశాల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నిధులు ఉన్నందున పాఠశాల పనులను వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలని వారికీ సూచించారు. పాఠశాలలో ఇప్పటికే మరమ్మత్తుల కోసం తెచ్చిన సామాగ్రిని, వాటి నాణ్యతను ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన ఇక్కడి పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రగతి పత్రాలు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు రాజేశ్వర్, ప్రవీణ్ కుమార్ లు, ఇంజనీరింగ్ అధికారులు, డి సీ ఈ బీ కార్యదర్శి భానుమూర్తి, సర్పంచ్ నూనెల గంగాధర్, వి.ఓ. చైర్మన్ నల్ల సాయవ్వ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఆడే గజేందర్

నేరడిగొండ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ): మండలం లోని బుర్కా పల్లి (బంధం) వద్ద ప్రధాన రహదారి లో జరిగినటువంటి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బుగ్గారం గురుకుల పాఠశాల విద్యార్థిని లాస్య,వేసవి





సెలవుల సందర్భంగా స్వగ్రామం అనంతపేటకు తల్లిదండ్రులతో నిర్మల్ వైపు వెళుతున్న ఆటో అదుపు తప్పి పడడంతో, రోడ్డుపై గాయాలపాలై విలపిస్తున్న సున్నం వనజ (35 ) శేఖర్, ల దృశ్యాన్ని చూసి నిర్మల్ వైపు వెళుతున్న బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఇంచార్జ్ ఆడే గజేందర్, బోత్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆడే వసంతరావు లు తమ వాహనాన్ని ఆపి క్షతగాత్రులను నేరు గా దగ్గరుండి ఎన్ హెచ్ ఎ ఐ అంబులెన్స్ ను పిలిపించి హుటా హుటిన నిర్మల్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారాని స్థానికులు తెలిపారు, ఆడే గజేందర్ స్పందించిన తీరును చూసి చేసిన సహాయానికి స్థానికులు అభినందించారు క్షతగాత్రులు, ధన్యవాదాలు తెలిపారు.

## పలు హనుమాన్ ఆలయాలలో పూజలు

### పూజలు నిర్వహించిన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు,.మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్.

నిర్మల్ ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి) హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా మంగళవారం నిర్మల్ జిల్లా





కేంద్రంలోని భాగ్యనగర్ హనుమాన్ మందిరం, భాగ్యనగర్ రాధ కృష్ణ ఆలయం, బంగల్ పెట్ దర్వాజా హనుమాన్ ఆలయం, ఆదర్శనగర్ వీరాంజనేయ హనుమాన్ టెంపుల్ ,ప్రియదర్శిని నగర్ అభయాంజనేయ హనుమాన్ మందిరంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు స్థానిక మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు నిర్మల్ జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ,హనుమంతుడి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని అంజనీ పుత్రుడిని వేడుకున్నారు. భాగ్యనగర్ హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి రావును పూలమాలతో సన్మానించారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పోల్గొన్నారు .ఈ కార్యక్రమంలో మేడిపల్లి మాజీ సర్పంచ్ సోమ భీమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలుక రమణ , తోట సురేందర్ , తోట నర్సయ్య , ఆనంద్ , సత్యనారాయణ , శ్రీకాంత్ , లక్మ సతీష్ , రాజేశ్వర్, లింగన్న , మూడరపు గంగాధర్ , ఛురాజ్ ,కొంతం గణేష్ , వంశీ, తదితరులుపాల్గొన్నారు.

## 25 నుంచి ఓటరు స్లిప్స్ పంపి ణీ

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 25 నుండి ఓటర్ స్లిప్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటు న్నట్లు రిటర్నింగ్ అధికారి రాజర్షి షా అన్నారు. మంగళవారం సాయంత్రం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్ పంచడంతోపాటు ఓటర్ గైడ్ ను కూడా అందించాలన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలో బూత్ స్థాయి అధికారులు ఓట ర్



స్లిప్పులు పంపిణీలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఓటర్ కు అందేలా బాధ్యతగా పని చే యాలని ఆయన సూచించారు. ఎన్ని కల పర్యవేక్షణలో భాగం గా సెక్టోరల్ అధికారులను ని యమించడం జరిగిందని, పా ర్లమెంటు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు గ్రామా ల్లో, మున్సిపాలిటీలలోని పో లింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకునేందుకు సన్న ద్ధం కావాలని ఆయన తెలిపా రు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వి ద్యుత్తు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపా రు. వేసవిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, టెంట్లు సమకూర్చుకోవాలని సూచించారు. వయోవృద్ధులు, వికలాంగ ఓటర్ల సదుపాయ నిమిత్తం వీల్ చైర్లను అందుబా టులో ఉంచాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ , పం చాయతీ అధికారులు సమన్వ యంతో ఎన్నికల ప్రక్రియను స మర్థవంతంగా ని ర్వ హి ం చా ల ని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నిక సామాగ్రిని చేరవేసేందు కు వీలుగా వాహనాలను సమ కూర్చేందుకు చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, జిల్లా అధికారు లు, ఎంపిడిఒ లు, తదితరులు ఉన్నారు.



# బీజేపీ ఎదగదు కాంగ్రెస్ చేయదు భవిష్యత్ మనదే కేటీఆర్

## లోక్ సభ ఎన్నికల్లో మరోసారి బీజేపీ నీ గెలిస్తే మోడీ చాలా కఠిన నిర్ణయాలు తీసుకుంటాడు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 23: జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అలంపూర్ చౌరస్తాలో లోక్ సభ



ఎన్నికల సందర్భంగా సభ ఏర్పాటు చేయగా మంగళవారం రోజు మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యాడు. అనంతరం కేటీఆర్ కి మరియు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి. ఎంపీ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ కి ఘనంగా స్వాగతం పలికిన ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేసినటువంటి కెసిఆర్ ని కాదని కాంగ్రెస్ పార్టీని గెలిపియడం జరిగింది ఇంతకుముందు నటువంటి ప్రభుత్వంలో రైతులు గాని అనేక వ్యాపరస్తులు గాని ఏ విధంగా అయితే ఉన్నారో ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో చూస్తే ఒక నాలుగు నెలలకే దిగజారిపోయింది కాంగ్రెస్ పార్టీ,హామీలు ఇవ్వడమే కాదు ప్రజలకు కూడా న్యాయం చేసే విధంగా ఉన్నప్పుడే హామీలు ఇవ్వాలి గాని హామీలకు మాత్రం పరిమితం కాకూడదని కాంగ్రెస్ పార్టీ మీద మండిపడ్డాడు. ఏదేమైనా గాని ఇంతకుముందు చేసినటువంటి తప్పు ఇక మీదట చేయకుండా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మన పార్టీ నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను నిలబెట్టడం జరిగింది ఇకమీదట కాంగ్రెస్ ప్రభుత్వం మీద యుద్ధం చేయాలి అంటే సరైనటువంటి వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని మాట్లాడడం జరిగింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఎమ్మెల్యేలకు పార్టీ సీనియర్ నాయకులు కు కార్యకర్తలకు తెలపడం జరిగింది. అలంపూర్ ప్రజలు గద్వాల ప్రజలు చాలా మనసున్న వ్యక్తులు కానీ ఏ విధంగా అయితే మీ ఆలోచనలు దారి తప్పినావో అది మీరే ఒకసారి ఆలోచన చేసుకుని,ఇక మీదట అలాంటి పొరపాటు చేయకుండా మన పార్టీ గుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నీ గెలిపించాలని మాట్లాడడం జరిగింది. 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి బీజేపీ 15 ఏళ్ల పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని, తెలంగాణలో బీజేపీ బలపడే అవకాశాలే లేవని కేటీఆర్ అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని,అవన్నీ అమలు చేయడం సాధ్యం కాదని కేటీఆర్



తెలిపాడు.రైతు భరోసా,రూ.2 లక్షల రుణమాఫీ, మహిళలకు రూ.2500 లాంటి ఎన్నో హామీలను కాంగ్రెస్ ఇచ్చి ప్రజలను మభ్య పెట్టి ఓట్లు పొందిందన్నారు. వాటన్నింటిని అమలు చేసే పరిస్థితుల్లో కాంగ్రెస్ లేదని,ఇప్పటికే హామీలు నెరవేర్చకపోవడంపై ప్రజల్లో వ్యతిరేకత స్పష్టం అవుతున్నట్లు పేర్కొన్నారు.

వీటిని అన్నిటినీ మీ దృష్టిలో ఉంచుకొని తెలంగాణలో కాంగ్రెస్ పై వ్యతిరేకత, కేంద్రంలో మోడీపై వ్యతిరేకత తమకు అనుకూలంగా మారుతుందని కేటీఆర్ మాట్లాడాడు, భవిష్యత్ బిఆర్ఎస్ దేనని పార్టీకి పూర్వ వైభవం రావాలంటే మనమందరం ఏకతాటిగా ఉండాలని కేటీఆర్ తెలిపాడు. పార్టీ నేతలు ఎవరూ అధైర్య పడవద్దని కేటీఆర్ తెలపడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మెల్యేలు. జడ్పిటిసిలు. ఎంపీపీలు. సర్పంచులు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది

# ఊయలే.. యమపాశమైంది

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 23 : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఆడుకోవడానికి వేసిన ఊయల బాలిక మృతికి కారణమైంది. వివరాల్లోకి వెళ్తే పరశు రాముడు, హేమలత వారి కుటుంబం మల్దకల్ మండల కేంద్రంలోని దేవాలయం దగ్గర పండ్ల జ్యూస్ అమ్ముకొని బ్రతుకుదెరువు చేసుకునేవారు. వీరికి ఇద్దరు కూతుళ్లు,ఒక అబ్బాయి ఉన్నారు. సోమవారం యధావిధిగా రోజువారీగా గుడి దగ్గర జ్యూస్ అమ్ముకోవడానికి ఇద్దరు భార్య భర్తలు వెళ్లారు. ఇంటిదగ్గర పిల్లలు అదుముంటున్నారు. పెద్ద అమ్మాయి ఇందు (13) సాయంత్రం ఇంటి ముందున్న చెట్టుకు చీరతో ఊయల వేసుకొని అడుకుంటుండగా ఆ చీర అమ్మాయి మెడ కు చుట్టుకొని కోన ఊపిరితో ఉండగా,హుటాహుటిన గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా,చికిత్స పొందుతూ మరణించిందని డాక్టర్లు తెలిపారు. తల్లి హేమలత పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

# మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయం..

**ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి..**
**పార్టీకి ద్రోహం చేసిన వారిని వదిలిపెట్టం....**
**పార్టీకి ద్రోహం చేసిన సర్పంచుల అవినీతిని బయటకు తీస్తాం....**
**తెలంగాణ ఉద్యమకారుడు చంద్రమోహన్ రెడ్డి**

దేవరకద్ర, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) మహబూబ్ నగర్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయమని, తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూరు చంద్రమోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం "ప్రజా జ్యోతి" తో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,



దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దీవెనలతో గ్రామ సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, ఐదు సంవత్సరాలు పదవులను అనుభవించి, కన్న తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసి, ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను ఎట్టి పరిస్థితులలో వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పార్టీని వీడిన సర్పంచుల అవినీతిని త్వరలోనే బయటకు తీసి ప్రజలకు వివరిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చింది... కరువును వెంట తీసుకొచ్చిందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో కందూరు పెద్దవాగులో వేసవి కాలంలో సైతం కృష్ణానది బ్యాక్ వాటర్ ను ప్రవహింపజేసి నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని చెరువులను నింపామని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలో ఎటు చూసినా ఎండిన పంటలు, రైతుల గోసలు కనిపిస్తున్నాయని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, 5 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ హయాంలో గ్రామాలలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 26వ తేదీన మహబూబ్నగర్ కు వస్తున్న బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ సభను విజయవంతం చేయాలని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సమిష్టి కృషితో పనిచేసి పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# చేనేత కార్మికులు టి-నేతన్న యాప్ లో వివరాలు నమోదు చేసుకోవాలి : జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందు

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 23 : చేనేత,అనుబంధ కార్మికుల వివరాలను టి – నేతన్న యాప్ లో నమోదు చేసుకోవాలని చేనేత మరియు జౌళీ శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నేతన్నకు చేయూత పథకంలో ఇప్పటి వరకు కొంత మంది చేనేత కార్మికులు,అనుబంధ కార్మికులు టీ–నేతన్న యాప్ లో నమోదు అయ్యారనీ, ఇంకను జిల్లాలో 356 మంది చేనేత కార్మికులు,1926 మంది అనుబంధ కార్మికులు టి – నేతన్న యాప్ లో నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అందరూ చేనేత,అనుబంధ కార్మికులు నేతన్నకు చేయూత పథకంలో ఇప్పటి వరకు చేరని వారందరూ ఈనెల 30వ తేదీ వరకు నమోదు కావాలన్నారు. తమ వివరాలు నమోదు చేసుకునే క్రమంలో ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత క్షేత్రస్థాయి అధికారులను సంప్రదించాలని ఆ ప్రకటనలో ఆయన తెలియజేశారు.

# దళితులు ఆశీర్వదించాలి

## దమ్మున్న మోదీని గెలిపించాలి: డీకే అరుణ

మహబూబ్ నగర్ ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) దళిత వాడలా కష్టాలు తీరాలంటే మరోసారి మోడీని గెలిపించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని మహబూబ్ నగర్ పార్లమెంట్



బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. మంగళ వారం మహబూబ్ నగర్ పద్మావతి కాలనీలోని కాళికాంబ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఎస్సీ మోర్చ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆమె దళితుల చిరకాల కల ఎస్సీ వర్గీకరణకు మోదీ గ్యారంటీ ఇచ్చారని గుర్తు చేశారు. మోదీ గ్యారంటీ అంటే తిరుగులేని గ్యారంటీ అని దళితులంగా విశ్వసించిన అక్కడ మోదీని.. ఇక్కడ అరుణమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు అరుణమ్మ. ఎస్సి సామజిక వర్గాల అభివృద్ధి బిజపి ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని ఏస్సి సోదరులంతా అరుణ గెలుపులో భాగస్వాములు కావాలని పిలపునిచ్చారు.

# పురాతన దేవాలయాలు అభివృద్ధి చేసుకుందాం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పాలమూరు పట్టణం లోని పురాతన దేవాలయాలను కలిసి కట్టుగా



అభివృద్ధి చేసుకుందాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం హనుమాన్ జయంతి ని పురస్కరించుకుని జరిగిన వీర హనుమాన్ విజయ యాత్ర లో ఆయన పాల్గొని ప్రసంగించారు. పాలమూరు పట్టణంలో ఎన్నో అతి పురాతన దేవాలయాలు ఉన్నాయని నేడు హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాలను సందర్శించడం తో తెలిసిందని, ఇక్కడ పురాతన దేవాలయాలు అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, డికె అరుణ, బాలకిష్టయ్య , ఎన్ పి. వెంకటేష్ వసంతం వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

దేవరకద్ర, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో స్థానిక నాయకులు, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి తండ్రి చల్లా రాంరెడ్డితో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి స్టిక్కర్లు అతికించి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. చేతి గుర్తుకు ఓటు వేసి చల్లా వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం.....**

భూత్పూర్ మండల కేంద్రంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, భూత్పూర్ ఇన్చార్జి కందూరు నాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భూపతి రెడ్డి, తమన్న గౌడ్, పర్వతాలు, సురేష్, అడ్డాకుల మండల కేంద్రంలో డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, అడ్డాకుల మండల ఎస్సీ సెల్



అధ్యక్షులు హనుమంతు, శ్రీనివాసులు, తిమ్మాయిపల్లె రమేష్, జాహంగీర్, కందూరు గ్రామంలో అడ్డాకుల మండల అధ్యక్షులు తోట శ్రీహరి, కందూరు ఇన్చార్జ్ గోవుల బాలరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఫాం స్వీకరించిన చల్లా ఆశ్లేషారెడ్డి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా వంశీచంద్ రెడ్డి నియోజక వర్గంలో హనుమాన్ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్న నేపథ్యంలో మంగళవారం అయన



తరుపున వారి సతీమణి చల్లా ఆశ్లేషా రెడ్డికి బీఫాం పత్రాలను గాంధీభవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరిలు అందజేశారు.

# వైభవంగా శ్రీ డొంగుల ఆంజనేయ స్వామి పల్లకి సేవ ఊరేగింపు

## జైశ్రీరామ్ నామస్మరణలకు మారం మారుమ్రోగిన మఖ్తల్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని మారుతి నగర్ కాలనీలో గల అతి పురాతనమైన ఆలయంలో కొలువైన భక్తులచే డొంగుల హన్మప్పగా పిలవబడే శ్రీ డొంగుల ఆంజనేయ స్వామి ఉ



త్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి పల్లకి సేవా అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ డొంగుల ఆంజనేయ స్వామి ఉత్సవాల సందర్భంగా అర్చకులు తెల్లవారుజామున ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని అనాదిగా వస్తున్న సాంప్రదాయ ప్రకారం స్థానిక పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ డొంగుల ఆంజనేయ స్వామివారి ఉత్సవ మూర్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడినుండి స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి చిన్నారులు హారతులతో, భక్తుల భజన కీర్తనల మధ్య కాషాయ జెండాలు చేత పట్టి జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ పట్టణ పురవీధుల గుండా పల్లకి సేవ ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకుంది. పురవీధుల గుండా స్వామివారి పల్లకి సేవా వస్తున్న సందర్భంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పల్లకి ముందు నీళ్లు పోస్తూ ఆంజనేయ స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయం వద్దకు శ్రీ డొంగుల ఆంజనేయ స్వామివారు చేరుకున్న తర్వాత అర్చకులు పూజలు నిర్వహించి మహా మంగళారతి ఇవ్వడం జరిగింది. అనంతరం భక్తులు స్వామివారిని దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద





సంఖ్యలో పాల్గొని సామీ కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు తిరుపతి వెంకటప్ప,తిరుపతి కృష్ణప్ప,రంగుల శీను, తిరుపతి శ్రీనివాసులు, ప్రజా జ్యోతి రిపోర్టర్ తిరుపతి వెంకటేష్,దత్త, మామిళ్ళ స్వామి,ప్యాట రాజు,గురకొండ హరిబాబు, తిరుపతి అరుణ్ కుమార్,బాలు, రమేష్, కురుమయ్య తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న వంశీచంద్ రెడ్డి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) హనుమాన్ జయంతి సందర్భంగా కోయిల్ కొండ మండల పరిధిలోని ఆచార్యపురం శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల వేదమంత్రాలతో



ఆశీర్వచనం స్వీకరించిన వంశీచంద్ రెడ్డిని ఆలయ నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో కోయిల్ కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజయ్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కూలీలకు కనీస వసతులు కల్పించాలి

**జగదేవపూర్, ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** ఉపాధి కూలీలకు పని ప్రదేశం వద్ద కనీస వసతులు కల్పించాలని అంబేద్కర్ సంఘం నాయకులు పొన్నాల కుమార్, చిప్పల యాదగిరిలు అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులు జరిగే పని ప్రదేశాలలో కూలీలకు కనీస వసతులు కల్పించాలని కోరారు. నీడ సౌకర్యం లేక కూలీలకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, ఎండ నుండి సంరక్షణ కోసం టెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే తొమ్మిది వారాలకు సంబంధించిన వేతనాలు రాక కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## నీలం మధు గెలుపును ఎవరు ఆపలేరు

* కాంగ్రెస్ యువ నాయకులు వంటేరు మహేందర్ రెడ్డి

**జగదేవపూర్, ఏప్రిల్23(ప్రజాజ్యోతి):** మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహేందర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మెదక్ లోక్ సభ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని నీలం మధు గెలుపు కోసం ప్రతికార్యకర్త సైనికుల పని చేయాలని కాంగ్రెస్ యువ నాయకులు మహేందర్ రెడ్డి అన్నారు, కాంగ్రెస్ అంటే పేదల సంక్షేమం అనే సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసిన ఘనత దక్కించుకున్నారు పేదింటి బిడ్డ నీల మధుకు కాంగ్రెస్ పార్టీ అరుదైన అవకాశం ఇచ్చిందని పేర్కొన్నారు కెసిఆర్ మెదక్ ప్రాంతాన్ని ఏమి అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు ఇప్పుడు సిగ్గు లేకుండా అబద్ధపు మాటలతో ఓట్లు అడగడానికి వస్తున్నారని మండిపడ్డారు నీల మధు ముదిరాజ్ అత్యధిక బంపర్ మెజార్టీతో గెలిపించుకుంటామని ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్తోనే సాధ్యమని మెదక్ గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు.

### నీలం మధు రోడ్ షోను విజయవంతం చేయండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాసరావు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 23:** ఈనెల 25న నిర్వహించే కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీల మధు నిర్వహించే రోడ్ షో ను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు తెలిపారు మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీళ్ల మధు ఈనెల 25వ తేదీన కౌడిపల్లి మండలంలో రోడ్ షో నిర్వహిస్తున్నారని రోడ్ షో ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఎన్నికల్లో నీలం మధు అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి ,మండల పార్టీ ఉపాధ్యక్షులు రఘు పటేల్, సీనియర్ నాయకులు యాద గౌడ్, సయ్యద్ పాషా, మొళ్ళ పాషా, చార్ల శ్రీనివాస్ గౌడ్, పామ్ శేఖర్ ,ప్రవీణ్ రెడ్డి నరహరి, కిరణ్ గౌడ్, యాద గౌడ్, బాలా గౌడ్, కృష్ణ ,మల్లేశం, పాం,ఆంజనేయులు, మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు బిక్షపతి చారి రాజు రమేష్ వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ్ జిల్లా జనరల్ సెక్రెటరీ నియమకం

* పత్రాలు అందజేసిన బిజెపి నాయకులు

**జహీరాబాద్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల 65 నంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న మంగళవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సూచన మేరకు జిల్లా మోర్చ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కి కిసాన్ మోర్చ్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నన్ను నమ్ముకుని కిసాన్ మోర్చ్ జిల్లా జనరల్ సెక్రెటరీగా బాధ్యతలు ఇచ్చినందుకు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డికి భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ కు, ప్రబారి గంగిరెడ్డి కు, పైడి ఎల్లారెడ్డి కు అసెంబ్లీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపు తున్నాను. ఈ బాధ్యతలు నాపై ఇచ్చిన పెద్దలకు సార్ జహీరాబాద్ పార్లమెంట్ బి బి పాటిల్ మూడోసారి ఎంపిక గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమం బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సభకు తేదీ ఖరారు

* స్థల పరిశీలనకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో బాయికాడి పద్మజ ఫంక్షన్ హాల్ పక్కన ఈనెల 26వ తేదీన జరిగే సీఎం రేవంత్ రెడ్డి సమావేశానికి స్థలం పరిశీలనకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా తో కలిసి నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి. మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ గారు పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి సభకు స్థలాన్ని పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన జరిగే బహిరంగ సభకు సుమారు 50,000 జన సమీకరణ చేసి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి. పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్. పేట పట్టణ అధ్యక్షుడు గంగి రెడ్డి. నారా గౌడ్ సంగమేష్ సెట్. ఆర్. ఎన్ .సంతోష్ కుమార్. మాజీ సర్పంచ్ అరుగుల సత్యానారాయణ. దేవేందర్ . రఘుపతి రెడ్డి. రాజేందర్ గౌడ్. పెర్మల్ గౌడ్. జైపాల్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## ఝరాసంగం మండల బీఆర్ఎస్‌కి బిగ్ షాక్



* బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల మాజీ అధ్యక్షులు రాచయ్య స్వామి ప్రధాన కార్యదర్శి నర్సింలు పటేల్ నాయకులు

**జహీరాబాద్, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతిన్యూస్)** పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాచయ్య స్వామి మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు పటేల్, బొరేగావ్ మాజీ సర్పంచ్ సంగన్న పటేల్, మాజీ ఉప సర్పంచ్ సాగర్ లు అమృత్ పటేల్ నర్సింలు బస్వరాజు పాటిల్ దేవదానం నర్సింలు దిలీప్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వినీల నరేశ్ ఎంపిటిసి శంకర్ పాటిల్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ పటేల్ విజయ్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద ప్రజలకు అపన్న హస్తం

* అఫ్జల్ మెహోంది కుటుంబ సభ్యుల సేవాలు అభినందనీయ
* మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్



**జహిరాబాద్, ఏప్రిల్ 23( ప్రజాజ్యోతిన్యూస్)** పట్టణములో అఫ్జల్ మెహోంది వారి కుటుంబం సభ్యులు ప్రతి నెలా తన సోంత నిధితో వృద్ధులకు, వికలాంగులకు, వితంతు వులకు చేయుతనిస్తు తనకు తోచిన సహాయం తో పేన్షన్ అందిస్తున్న తీరును డాక్టర్ ఏ.చంద్రశేఖర్ కోనియడారు. జహిరాబాద్ పట్టణంలో ఇవాళ ఓ ప్రవేట్ పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ ఏ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మహీళలు, వికలాంగులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందని, పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే అర్హులందరికి ప్రభుత్వం తరపున పెన్షన్ ఇప్పించెందుకు కృషి చెస్తా అని హామి ఇచ్చారు రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి సురేష్ కుమార్ షేట్కర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కండెం నర్సింహులు, మండల అధ్యక్షులు రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మక్సుద్ హర్షద్ అలీ, ఖాజా మీయ, మహ్మద్ ఖదిర్, ముర్జల్, రాజు, మహ్మద్ అయుబ్, హాజీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రేణుక మాతా అభిషేకం



* 108 కలుశాలతో ప్రత్యేక పూజలు
* మారుమ్రోగిన ఎల్లమ్మ నామస్మరణం

**కొల్చారం ప్రజాజ్యోతి :** రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆ తల్లి దీవెనలతో అందరు సుఖ శాంతులతో అభివృద్ధి చెండాలంటూ పాల్వంచ విజయ వెంకట్ గౌడ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 17 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ విజయ వెంకట్ గౌడ్ దంపతులు చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో 108 కలుషాలతో వేదంపండితులు రాజశేఖర శర్మ, కోలచాల కృష్ణశర్మ ల మంత్రోత్సాహరణల మధ్య ప్రత్యేక పూజలు చేపట్టారు.అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ,ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ,రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్,సంగమేశ్వర్, ప్రభాకర్,సంజీవ్ రావు,రామాగౌడ్,పాపగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సత్యానారాయణ గౌడ్ ,కిష్టయ్య ,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో మెదక్ కైవసం చేసుకుందాం

* కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు



**కొల్చారం ప్రజాజ్యోతి :** పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో మెదక్ పార్లమెంట్‌ను కైవసం చేసుకుంటామని అభ్యర్థి నీలం మధు దీమా వ్యక్తం చేశారు.మంగళవారం నాడు మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి లో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంకు హాజరైన అభ్యర్థి నీలం మధు కు ముదిరాజ్ లు ఘన స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి,కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్,వెల్దుర్తి ఎంపీపీ స్వరూపా నరేందర్ రెడ్డి, వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్. ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి. కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోదండన్ కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట గౌడ్ అనిల్ కుమార్ బండి రమేష్ దొండ కృష్ణ మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్. నాగరాణి నరసింహులు. పహాస్ నాగభూషణం. పోతాం శెట్టి పల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు గడ్డమీద రాములు నర్సింలు దుర్గేష్ శ్రీను భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దమ్మ తల్లి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వీర హనుమాన్ జన్మదినోత్సవం



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట మండలంలో మంగళవారం నాడు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తిరుమలపూర్ హనుమాన్ దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. హనుమాన్ జన్మదినం సందర్భంగా ఆలయ అర్చకుడు రంగనాథ్ శర్మ , హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో ఉదయం నుండి స్వామివారికి హనుమాన్ చాలీసా పారాయణం వంటి పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా స్థానిక రామ్ మందిర్ నుండి తిరుమలాపూర్ శివారులో ఉన్న హనుమాన్ మందిరం వద్దకు భారీ బైక్ ర్యాలీతో పెద్ద శంకరంపేట పుర వీధుల గుండా శోబయాత్రతో హనుమాన్ మందిరం కు చేరుకొని శ్రీరామ జయ రామ జయ జయ రామ, హనుమాన్ చాలీసా పారాయణము గావించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుందళం రాజు దంపతులచే నిర్వహించబడ్డ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్వీకరించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కౌడి పల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయం లో హనుమాన్ యూత్ శ్రీరామ ఆంజనేయ స్వామి భజన మండలి గ్రామ అర్చకులకు రాజేష్ శర్మ సుమన్ శర్మ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి చందన అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు గుడి ఆవరణలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం యువజన సంఘాల సభ్యులు హనుమాన్ శోభాయాత్ర ప్రధాన విధుల గుండా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ కృష్ణ రాజు శివమణి సాయి చంద్ర సాయి జగన్ దుర్గయ్య వినయ్ యువజన సంఘాల సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అధికారి



**కౌడి పల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** మండల కేంద్రంలోని కౌడి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రోజున వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ సందర్శించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రెండు రోజుల్లో వాతావరణ సూచన ప్రకారం అక్కడక్కడ వర్షం పడే అవకాశం ఉన్నందున ధాన్యాన్ని టార్పిన్లతో కప్పి ఉంచి భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు అలాగే కొనుగోలు సిబ్బంది కొనుగోలు చేసిన దాన్యాన్ని జాగ్రత్తపరిచి ఎప్పటికప్పుడు రైస్ మిల్ పంపాలని ఏదైనా సమస్య ఉంటే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకురావాలని తేమతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలని వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ దివ్యశ్రీ కొనుగోలు సిబ్బంది కృష్ణ సురేష్ రైతులు పురుషోత్తం కృష్ణ రైతులు తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన డిసిసిబి చైర్మన్



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కి తన సొంత నియోజకవర్గం గజ్వేల్ లో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆయన తో పాటు ఉమ్మడి కొండపాక మండలానికి చెందిన వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో హైద్రాబాద్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు కొండపాక మండలంలోని ముఖ్య నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. జిల్లాస్థాయి పదవిలో ఉండి, రెండు సార్లు డీసీసీబీ చైర్మన్ గా పని చేసిన చిట్టీ దేవేందర్ రెడ్డి పార్టీని వీడటం తో బీఆర్ఎస్ నాయకులకు ఊహించని షాక్ తగిలింది. ఆయనతోపాటు సిద్దిపేట జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు ఆరేపల్లి మహాదేవ్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు చిట్టి మాధురి, తాజా మాజీ సర్పంచులు నీల మల్లేశం, ఐలమ్మ శివ, మిట్టపల్లి రుషి , కోపరేటివ్ డైరెక్టర్ బూర్గుల సురేందర్రావు, నాయకులు తోటకూర మల్లేశం , శ్రీనివాస్ రెడ్డి , రామకృష్ణారెడ్డి , వెంకటేశం, రెపాక స్వామి , బీఆర్ఎస్ పార్టీ బందారం గ్రామ శాఖ అధ్యక్షుడు కొలుపుల గంగాధర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# బిఆర్ఎస్ డిపాజిట్ల గల్లంతు

కెసిఆర్ బస్సు కాదు.. మోకాళ్ళ యాత్రకైనా దక్కేదే లేదు

భువనగిరి, నల్లగొండలలో ఆ పార్టీ ఉనికి కోసం ఆరాటమే

లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితకు బెయిలే దొరకదు

త్వరలో తండ్రీకొడుకులు కూడా జైలుకెళ్లడం ఖాయం

రాష్ట్రంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలకు కాలం చెల్లింది

పదేళ్లు అధికారంలో ఉండి అభి వృద్ధి చేయలేనోళ్ళు ఇప్పుడేం చేస్తా రు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 15 స్థానాలలో గెలుపొందుతోంది

పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రా న్ని భ్రష్టుపట్టించిన బిఆర్ఎస్

ఉమ్మడి నల్లగొండ జిల్లాను భ్రష్టు పట్టించిన సంస్కారహీనుడు జగదీ ష్ రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల తర్వాత నల్లగొండలో అభివృద్ధి వేగవంతం

నల్లగొండ మీడియా సమావేశం లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి)
రాష్ట్ర వ్యా ప్తంగా అసెంబ్లీ ఎన్నికలలో నన్ను గెలిపించిన విధంగానే పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీతో ర ఘువీర్ రెడ్డిని గెలిపించాలని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. బిఆర్ఎస్ డిపాజిట్ల గల్లంతు కావడం ఖాయమని, కెసిఆర్ బస్సు కాదు కదా మోకాళ్ళ యాత్ర కైనా డిపాజిట్ లు దక్కేదే లేదని స్పష్టం చేశారు. భువనగిరి, నల్లగొండల లో ఆ పార్టీ ఉనికి కోసం ఆరాటమే పడుతుం దని అన్నారు. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవిత కు బెయిలే దొరక దని త్వరలో తండ్రీకొడుకులు కూడా జైలుకెళ్లడం ఖాయమని జో స్యం చెప్పారు. మం గళవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు రాష్ట్రంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీల కు కాలం చెల్లిందని, పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేనోళ్ళు ఇప్పుడేం చేస్తారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 15 స్థానాలలో గెలుపొందుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో తామంతా రాష్ట్ర అభివృద్ధి కోసం టీం వర్క్ గా పని చేస్తున్నామని తెలిపారు. ఇటీవల నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రి ని సందర్శించి గర్భిణీలు, చిన్నపిల్ల లు ఉండే వార్డుకు ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా 32 ఏసీలు పెట్టించామని, ఎండ వేడితో వారంతా ఇబ్బందులు పడుతు%శీ%టే తట్టుకోలేకపోయానని గుర్తు చేశారు. త్వరలో సూర్యాపేట, ఖమ్మం ఆస్పత్రులను సందర్శించి అక్కడ కూడా ఎయిర్ కండిషన్లను ఏర్పా టు చేయిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఐటిఐ లలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వివరించారు. బుధవారం జరిగే నల్లగొండ కాంగ్రెస్ అ భ్యర్థి రఘువీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలో ని పార్టీ శ్రేణులు అంత పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ నాయక్, మార్కెట్ ఛైర్మన్ జుకూరి రమేశ్, నల్లగొండ, తిప్పర్తి జడ్పిటీసి లు వంగూరి లక్ష్మయ్య, పాశం రాంరెడ్డి, నల్ల గొండ కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ కనగల్ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర హనుమాన్ జయంతి వేడుకలు

నాంపల్లి,ఏప్రిల్,23(ప్రజాజ్యోతి): మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో మంగళవారం వీర హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామికి అభిషేకం చేసి



పూలమాలతో భక్తిని చాటారు. అనంతరం డిజె చప్పుళ్లతో, భక్తి పాటలతో గ్రామ పురవిధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి నర్సింహా, మల్లేపల్లి వెంకటరెడ్డి, నాంపల్లి సతీష్, సుధాకర్ రెడ్డి, పల్లె సాయిలు, హిందూవాహిని సభ్యులు శివగౌడ్, శంకర్, పరమేష్, యాదగిరి రెడ్డి,చిన్న చారి, కొండల్, అంజి, అరవింద్, కిరణ్ ,శివ,గణేష్, హరి,శ్రావణ్ రెడ్డి,అనిల్ క్రిష్ణ యువకులు భక్తులు, పాల్గొన్నారు.

## కలవరమొద్దు... ప్రతి గింజ కొంటాం: కలెక్టర్ వెంకట్రావు

తుంగతుర్తి ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)
రైతులు ధాన్యం అమ్మకాలపై ఆందోళన చెందవలసిన అవసరం లేదు, ప్రతి గింజ కొంటామని, దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మి



మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ లత తో కలిసి పరిశీలించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మిమోస పోవద్దని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం మద్దతు ధర ఏ-గ్రేడ్ రకానికి రూ. 2203, బీ-గ్రేడ్ రకానికి రూ. 2183 చెల్లిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్, తాగునీరు, నీడ, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చామల రమణారెడ్డి, ఏపీఎం నరసయ్య, సీసీలు, ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ని గెలిపించాలి

**ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు.**

ఆలేరు, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):
భువనగిరి పార్లమెంటు పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం సిపిఎం





పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు బుధవారం ఆలేరు పట్టణంలో మూడో వార్డులోని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ తరపున భువనగిరి పార్లమెంటుకు పోటీ చేస్తున్న జహంగీర్ ప్రజల సమస్యల కోసం గతంలో ఎన్నో పోరాటాలు నిర్వహించిన జాంగిర్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి పార్టీ ఎన్నికల మేనిఫెస్టో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఘన గాని మల్లేష్, కాసుల నరేష్, బోనగిరి గణేష్, చేన్న రాజేష్, వడ్డేమాన్ విప్లవ్ తదితరులు ఉన్నారు.

## బెల్టు షాప్ లపై చర్యలు తీసుకోవాలి-సీపీఎం

నిడమనూరు, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): మండలంలోని గ్రామాలల్లో మద్యం ఏరులై పారుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ మంగళవారం వీధికి రెండు బెల్ట్ షాపులు వెలిసి కోడ్ ను తుంగలో తొక్కి ఇదే అదునుగా మద్యం షాప్ లు, బెల్ట్ దుఖానాలు విచ్చలవిడిగా అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు



పేర్కొన్నారు. నిబంధనలు ఉన్నప్పటికీ గ్రామాలల్లో అక్రమంగా అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామాలల్లో మంచినీటికైనా కొరత ఉన్నదేమో గాని, బెల్ట్ షాపుల ద్వారా మద్యం కొరత లేకుండా ఉందని, వారన్నారు. విచలవిడిగా బెల్ట్ షాపులు అధిక ధరలకు మద్యం అమ్ముతున్న ఎక్సైజ్ అధికారులు మామూళ్ళ మత్తులో ఉన్నారని విచ్చలవిడి మద్యం అమ్మకాలను అరికట్టి ప్రజాఆరోగ్యాలు కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వింజమూరి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు .

## మోడీ పాలన పోవాలి... రాహుల్ గాంధీ రావాలి..!

హస్తం... మాదిగల నేస్తం
తెలంగాణలో రాక్షస పాలను అంతమొందించాం
మందకృష్ణ మాదిగ ఏడుపుతో మోదీ అంగి తడిసింది. కానీ.. ఆయన గుండె కరగలేదు
రాముడు చాటున రాక్షస పాలన చేస్తున్న బిజెపిని ఓడిద్దాం..!
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం పిలుపు..!

తుంగతుర్తి ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)
మాదిగలకు అడుగడుగునా అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీని బలపరుస్తూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రజా జ్యోతి దిన పత్రికతో మాట్లాడుతూ... గత పది సంవత్సరాలు తెలంగాణలో రాక్షస పాలన కొనసాగించిన బీఆర్ఎస్ పార్టీని ఓటు బ్యాంకుతో అంతమొందించామని అన్నారు. కెసిఆర్ చేసిన లక్షల కోట్ల అప్పుని కాంగ్రెస్ ప్రభుత్వం నెత్తిన వేసుకొని మొక్కవోని సంకల్పంతో 100 రోజుల్లో 6 గ్యారంటీల్లో ఐదు పూర్తి చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అన్నారు. అదేవిధంగా ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో రాముడు చాటున రాక్షస పాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి రాహుల్ గాంధీ కి పట్టం కట్టే విధంగా నియోజకవర్గ ప్రజలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మాదిగ జాతిలో పుట్టిన ముద్దుబిడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షుడిగా నియమించిన ఘనత పార్టీది అన్నారు. జగ్జీవన్ రామ్ తో పాటు ఆయన కూతురు మీరా కుమారిని స్పీకర్ చేయడమే కాకుండా, సుశీల్ కుమార్ షిండే తో పాటు ఎంతోమంది దళిత నాయకులకు అత్యున్నత స్థానాన్ని కల్పించిన ఘనత హస్తం పార్టీది అన్నారు. ఎస్సీ వర్గీకరణకై పోరాడుతున్న మందకృష్ణ మాదిగ ఏడుపుతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంగి



తడిసింది కానీ... వర్గీకరణ చేయాలనే ఆలోచనలో ఆయన గుండె కరగలేదన్నారు. 10 సంవత్సరాల మోడీ పాలనలో ఎన్నో బిల్లులు ఆమోదం పొందాయి కానీ.. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఎందుకు ఆమోదం పొందలేదని..ఏ కమిటీ వేసి ఆర్టికల్ 370 ని రద్దు చేశారు.? ఏ కమిటీ వేసి ట్రిపుల్ తలాక్ ను రద్దు చేశారని ప్రశ్నిస్తూ.. వివాదాస్పదమైన ఈ రెండు అంశాలను ఎలాంటి కమిటీలు లేకుండా రద్దు చేసిన మీరూ.. ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారానికి కమిటీ ఎందుకు వేశారు..దానిని సాగదీయడానికా..?అని నిలదీస్తూ..దీనిపై తెలంగాణ బిజెపి నాయకులు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందన్నారు.
మళ్లీ మోడీ ప్రధాని అయితే రాజ్యాంగాన్ని మార్చడమే కాకుండా రిజర్వేషన్లు ఎత్తేస్తాడని ఎద్దేవ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి దళిత కార్యకర్త నిబద్ధతతో పనిచేసి రాహుల్ గాంధీ ప్రధానిని చేసుకుంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగానికి భద్రత కల్పించడమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని బతికిస్తాడని అన్నారు.

## ఓటు ఆవశ్యకత పై జిల్లా స్థాయి డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలు

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):
ఓటు అవశ్యకతపై డ్రాయింగ్,పెయింటింగ్ ద్వారా యువతకు చైతన్యం కల్పించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా,నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.మంగళవారం స్థానిక సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఉదయం 10:30 గంటల నుండి



12:30 గంటల వరకు ఎన్నికలలో మద్యం డబ్బు దుర్వినియోగం లేదా ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి అనే అంశంపై మూడు కేటగిరీల నందు 108 మంది విద్యార్థులు పాల్గొన్నారు.తొమ్మిదో తరగతి పదవ తరగతి ఒకటవ కేటగిరి,ఇంటర్ డిగ్రీ రెండవ కేటగిరి అలాగే ఇతరులు మూడవ కేటగిరి గా విభజించి మూడు క్యాటగిరి నందు ఒక్కొక్క కేటగిరిలో ప్రథమ ద్వితీయ తృతీయ కన్సోలేషన్ బహుమతికి ఎంపికైన వారికి రూ. 2000,రూ.1000,రూ.500 రూ.300 చొప్పున బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ వి ఈ ఈ పి నోడల్ అధికారి అశోక్,డిఐఈఓ కృష్ణయ్య కార్యక్రమం ఇన్చార్జి క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్ధన్,బాల భవన్ పర్యవేక్షకులు రాధారెడ్డి హాజరై నారు.ఈ సందర్భంగా పోటీకి హాజరైన వారిని ఉద్దేశించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల నందు ఓటరు టర్న్ అవుట్ 100% ఉండాలని ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని తాము చైతన్యంగా ఉంటూ తల్లిదండ్రులను ఇతరులను ప్రభావితం చేయాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు అలాగే శుభాశీస్సులు అందజేశారు.న్యాయ నిర్ణేతలుగా శిరంశెట్టి ఆనంద్,పల్లె మణి బాబు,రాజు,ఎల్లయ్య,జయ కృష్ణ వ్యవహరించారు.విజేతల ఎంపిక ప్రక్రియ పూర్తి తదుపరి విద్యార్థులకు ఫోన్ ద్వారా విషయం తెలియజేసి చేసి ఎప్పుడు హాజరవ్వాలి ఎక్కడ హాజరు అవ్వాలి అనే విషయాలు తెలియపరచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## సెక్టోరల్ అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేయాలి

అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100% వెబ్ కాస్టింగ్ చేయాలి
సెక్టోరల్ అధికారులు వారికి కేటాయించిన రూట్ లో అందుబాటులో ఉండాలి
జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్ వెంకట్రావు

తుంగతుర్తి ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)
పార్లమెంటు ఎన్నికలలో సెక్టోరల్ అధికారులు పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ




స్థాయి సెక్టార్ అధికారులు పోలీసు అధికారులు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని కలెక్టర్ మాట్లాడుతూ...గత ఎన్నికలలో జరిగిన పొరపాట్లను పునరావృతం కాకుండా ఎన్నికల నిర్వహించాలని, ఈ ఎన్నికలలో విలేజ్ పోలీస్ వాలంటర్స్ ప్రతి బూతు వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు ముందస్తుగా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. సెక్టోరల్ అధికారులు ఎన్నికలలో అన్ని అంశాలలో పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పిఓ, ఎపిఓ ఇతర సిబ్బంది యొక్క ఎన్నికల విధులు పూర్తిగా సెక్టోరల్ అధికారులకు తెలిసి ఉండాలి అన్నారు. సెక్టోరల్ అధికారులు వారికి కేటాయించిన సెక్టార్ రూట్ పరిధిలోనే అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు .నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిగేలా తాహసిల్దారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు గ్రామాలలో పర్యటించి గ్రామం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీమూలు ఇప్పటివరకు 5 కోట్ల 50 లక్షల రూపాయలు సీజ్ చేయడం జరిగిందని, అధికారులు ఎన్నికల పరివర్తన నియమావళి లోబడి ఉండాలని, మండల ప్రజాపరిషత్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ... ఎన్నికల విధుల పట్ల సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా పోలింగ్ జరిగే ముందు రోజున పోలీసు అధికారులు వారి కేటాయించిన సెక్టార్ లోనే విధులు నిర్వహించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బస్సులు బయలుదేరినప్పుడు పూర్తి బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు జరిగే రోజున ఐదు గంటల తర్వాత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్స్ ఉన్నట్లయితే అట్టిచోట సిబ్బందిని ఎక్కువగా ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ పూర్తయ్యేంతవరకు వారి కేటాయించిన విధులలో పోలీస్ అధికారులు ఉండాలని ఎస్పీ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో లోన బయట ప్రాంతాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఓటర్లకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా ఎన్నికలు పూర్తి చేయడానికి అధికారులు అందరి సహకారం తోడ్పాటు ఉండాలని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా, డిఎస్పి రవికుమార్, తాహసిల్దార్ రమణారెడ్డి, సెక్టోరల్ అధికారులు, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## డబ్బు రాజకీయాలను ప్రజలు తిరస్కరించే రోజులు వస్తాయి

తుంగతుర్తి ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి)
డబ్బులతో చేసే రాజకీయాలను తిరస్కరించే రోజుల త్వరలోనే వస్తాయని, కమ్యూనిస్టుల దగ్గర డబ్బులు లేకున్నా ఉద్యమాలే ఊపిరిగా, పేద ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న సిపిఐఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు.మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు కార్మిక కర్షక ప్రజా హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానికి కులాలు మతాలపై చిచ్చు పెడుతూ రాముడు పేరుతో రాజకీయాలు చేసే సమయం ఉంది కానీ.. ప్రజా సమస్యలను పరిష్కరించే తీరిక లేదని ఎద్దేవా చేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయించిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుందన్నారు.నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే ఎర్రజెండాను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.సిపిఎం ప్యాకేజీ పార్టీ కాదు- సిపిఎం ప్రజాస్వామ్య పార్టీ అని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ, విప్లవ పార్టీ ఎర్ర జెండా పార్టీ అని, అందుకే ప్రశ్నించే గొంతుక ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని సూచించారు.. బూర్జువా పార్టీలలో ఉంటూ ఎటూ అధికారం వస్తే అటువైపు వెళుతున్న నాయకులకు ఈ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.వారు ప్రజాస్వామ్యంలో ఆయుధమైన ఓటు విలువను అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమయంలో నిబద్ధత కలిగిన ప్రజలకు అందుబాటులో ఉన్న నిరుపేద వ్యక్తికి సిపిఎం పార్టీ టికెట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయం కోసం బాధ్యతలతో 32 సంవత్సరాలు పూర్తికాలం కార్యకర్తగా పని చేస్తున్న జహంగీర్ ను ప్రజలు



ఆదరించాలన్నారు.
అనంతరం అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ.... తుంగతుర్తి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని ఈ ప్రాంత అభివృద్ధికి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. నేడు ఎన్నికలు అన్ని డబ్బులతో కూడుకున్నవని, కమ్యూనిస్టులకు డబ్బులు ఖర్చు పెట్టే శక్తి లేదన్నారు. ప్రజలకు డబ్బులు అలవాటు చేసింది కార్పొరేట్ రాజకీయాలేనన్నారు.ఆ డబ్బులను ప్రజలు తిరస్కరించే రోజులు వస్తాయని తెలిపారు. కమ్యూనిస్టుల దగ్గర డబ్బులు లేవని ప్రజా సమస్యలపై పోరాటం చేసిన కమ్యూనిస్టులకే ఓటు అడిగే నైతిక హక్కు ఉంటుందన్నారు. కేంద్రంలో బిజెపికి కులము,మతము,గుడి,ఆచార వ్యవహారాలు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం,అభివృద్ధి అంటే తెలియదు అన్నారు. మతతత్వాన్ని పెంచుతూ సైన్స్ ను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ప్రజలను వారి ఆలోచనలను మొద్దుపరిచే విధంగా బిజెపి వ్యవహరిస్తుందన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడానికి పోరాటాలు చేయడానికి ప్రజా సమస్యలపై ప్రశ్నించడానికి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారి వెంట సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు,కోట గోపి, మట్టిపెల్లి సైదులు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల నాయకులు జోగునూరి దేవరాజ్ పార్టీ కార్యకర్తలు ముత్తయ్య ,యాదగిరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## కృష్ణాజివాడి గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు




**కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):-** తాడ్వాయి మండలం కృష్ణిజివాడి గ్రామములో శ్రీ అభయ ఆంజనేయస్వామి గుడి వద్ద హనుమాన్ సేవ సమితి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ హనుమాన్ జండా ఆవిష్కరణ, శ్రీ అభయాంజనేయ స్వామి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించరు. అనంతరం ఉదయం హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో రామనామ స్మరణతో, భక్తి భవంతో బైక్ ర్యాలీ నిర్వహించి , అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాదాలు నిర్వహించారు, అనంతరం, రాత్రి, సాంస్కృతి భజన కార్యక్రమాలు, ఉంటాయని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ సేవ కమిటీ సభ్యుల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహకారంతో అభయాంజనేయ స్వామి హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అలాగే ఈ సంవత్సరం లో శ్రీ అభంజన స్వామి గుడి పక్కన నూతనంగా శ్రీ రామ మందిరం నిర్మించడానికి భక్తులు ముందుకు వచ్చి వస్తు రూపంలో ,ధన రూపంలో వితరణ తెలియజేశారు. గడిల, రుద్ర హాస్పిటల్ రాజేశ్ , గర్భగుడిలో ఆలయాలు నిర్మించడానికి తనవంతుగా సహాయం చేస్తానని , అలాగే ముఖ ద్వారం అయ్యే ఖర్చు రూపాయలు తనవంతుగా ఇస్తానని తెలిపారు. అనంత భక్తి భావంతో అలాగే వజ్జె పల్లి ప్రభాకర్ రావు, శ్రీరామ మందిరము గుడి నిర్మాణం స్లాబ్ ఖర్చు రూపాయలు తాను భరించుకుంటానని తెలియజేశారు , డాక్టర్ సిహెచ్ రాజయ్య ధ్వజ స్తంభం కొరకు దాతగా అయ్యే ఖర్చులు ఇస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ రాజయ్య భూమారావు, మాట్లాడుతూ త్వరలో శ్రీరామ మందిరం ఆలయ నిర్మాణ కమిటీ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించుకొని శ్రీరామ మందిరాన్ని అందరి సహాయ సహకారాలతో నిర్మించుకుంటామని తెలియజేశారు. ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ముఖ్యంగా తాడ్వాయి మండలం లో కాకుండా కామారెడ్డి జిల్లాలో కృష్ణాజివాడి గ్రామం అంటే కులమతాలకు అతీతంగా ఉండే గుడి లన్ని ఒకే వేదిక ప్రాంగణంలో ఉండే విధంగా శివాలయం , పెద్దమ్మ గుడి, మడి ఎల్లయ్య , ఎల్లమ్మ గ్రామదేవతలు ఆలయలు నిర్మించుకున్నామని, ఇప్పటికే భక్త మార్కండేయ , వీరబ్రహ్మేంద్రస్వామి , గుల్లని ఇలా భక్తి భావంతో కులమతాలకతీతంగా సోదర భావంతో ఉంటూ ఐక్యమత్యంగా నూతన గుళ్ళు నిర్మించుకోవడం వల్ల గ్రామంలో , ప్రేమ సోదర భావం గ్రామం ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా గ్రామస్తులు రోడ్డుకు ఇరువైపులా , యువతకు ఆదర్శప్రాయంగా , భావితరాల పౌరులకు , దేశ స్వతంత్రం కోసం , పోరాడిన నాయకులు, విగ్రహాలను అంబేద్కర్, మహాత్మా గాంధీ, చాకలి ఐలమ్మ, స్వామి వివేకానంద, చత్రపతి శివాజీ గణేష్, సరస్వతి విగ్రహం రోడ్డుకు ఇరువైపులా ఉండడం శుభకరమని కృష్ణాజివాడి గ్రామం అంటే విగ్రహాలు ఆలయాలుకు కేంద్రకమని తెలియజేశారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హనుమాన్ ఆలయ సేవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ.. చల్లగా దీవించు

– చిట్యాల గ్రామంలో ఘనంగా హనుమంతుని పుట్టినరోజు వేడుకలు



**కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):-** తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో హనుమాన్ పుట్టినరోజు సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ పుట్టినరోజు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి మఠం శివప్రసాద్ శాస్త్రి, భాస్కర్ పంతులు , అభిషేక్ పంతులు చే హనుమాన్ టెంపుల్ లో వీర హనుమాన్ కు ఉదయం గణపతి పూజ, వీరాంజనేయ స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బజరంగ్దళ్ కమిటీ ఆధ్వర్యంలో జైశ్రీరామ్, జై హనుమాన్ అనే నినాదాలతో రామనామ స్మరణతో భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వీర హనుమాన్ పుట్టినరోజు సందర్భంగా తొట్లెలో వేసి జోల పాట పాడారు . చిన్నపిల్లల కోలాటాలు,సాంస్కృతిక భజన కార్యక్రమాలు,అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు నిర్వహించారు. సాయంత్రం వీర హనుమాన్ భక్తితో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. బజరంగ్ దళ్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గ్రామ పెద్దల గ్రామ ప్రజల సహాయ సహకారాలతో వీరాంజనేయ స్వామిని జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం వీరా హనుమాన్ విగ్రహ దాతగా నూకల స్వప్న రామకృష్ణ దంపతులు విగ్రహ వితరణ చేశారని తెలియజేశారు. చిట్యాల లో ప్రతి సంవత్సరం హనుమంతుని పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జుక్కల్‌లో అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి శోభయాత్ర

– భయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట, మాజీఎమ్మెల్యేలు




**జుక్కల్ ఆర్ సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** ఆంజనేయస్వామి ఆశీస్సులతో భారత దేశానికి ఎలాంటి ధోకా లేదని జుక్కల్ గోవింద్ మఠ్ సంస్థాన్‌కు చెందిన శ్రీ కేశవ్ గోపాల్ మహారాజ్ అన్నారు. మంగళవారం నాడు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని జుక్కల్ మండలకేంద్రంలో విశ్వహిందుపరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి శోభయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శోభయాత్రలో పాల్గొన్న శ్రీకేశవ్ మహారాజ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆంజనేయస్వామి సేవలో నిమగ్నం కావాలని, ఆయన ధైర్యసాహసాలను అలవర్చుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరు ధర్మరక్షణకు పాటుపడుతూ పాశ్చాత్య సంస్కృతిని వీడనాడాలన్నారు. అన్ని మతాలకంటే హైందవమతం చాలా గొప్పదని, హైందవ మత సాంస్కృతి, సాంప్రదాయాలను చూసి యావత్ ప్రపంచం ఆశ్చర్యచకితులవుతుందన్నారు. ప్రతీ ఒక్కరు ఎంతో కొంత సమయాన్ని దైవ చింతన కొరకు వెచ్చించాలని దైవమార్గమే సన్మార్గం అన్నారు. ధర్మరక్షణ కొరకు ఎంతో మంది త్యాగధనులు, మహారుషులు తమ జీవితాన్ని, ప్రాణాలను దేశానికి అంకితం చేశారని, ప్రతీ ఒక్కరు ఆంజనేయస్వామిని కొలుస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ శోభయాత్ర సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు కుమారి అరుణతార, సౌదాగర్ గంగారాం సైతం ప్రసంగించారు.జుక్కల్ ఆంజనేయ స్వామి నామ స్మరణతో మారుమోగింది, ఈ శోభయాత్రలో ఆయా పార్టీలకు చెందిన నేతలు, నాయకులు అస్పత్‌వార్ వినోద్, సంజీవ్‌పాటిల్, రమేష్‌దేశాయి, దాదరావుపటేల్, కిషన్ సౌకర్, మాధవరావుదేశాయి, సాయాగౌడ్, హరీష్‌షిండే, అక్షయ్‌పటేల్, శివాజీపటేల్, నీలుపటేల్, వాగ్రె రమేష్, రాజుపటేల్, శివాజీరావుపాటిల్, బస్వంతురావు షేట్కార్,సంతోష్ రెడ్డి,అనీల్ సెట్, భాను గౌడ్, చంద్రకాంత్‌సార్, ఉమాకాంత్, భజరంగ్‌దళ్, విశ్వహిందుపరిషత్‌కు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగిణి హన్మాన్‌ను సందర్శించిన బోధన్ ఎమ్మెల్యే



**నవీపేట ,ప్రజాజ్యోతి, ఏప్రిల్ -23** నవీపేట మండలంలో తుంగిణి గ్రామ సమీపంలోని గోదావరి ఒడ్డున కల సమర్థ రామదాసు చే ఆవిష్కృతమైనదిగా పేర్కొన బడే చారిత్రాత్మక పురాతణ హనుమాన్ ఆలయాన్ని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సందర్శించారు . మంగళవారం హన్మాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ్తూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ,ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని కోరుతూ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.భగవంతుడు అందరి వాడైనా కొందరు రాజకీయ నాయకులు స్వార్థ రాజకీయలకు వాడుకోవడం భగవంతుడి పేరును వాడుకొవడం శోచనీయమని విమర్శించారు .ఎమ్మెల్యే వెంట బోధన్ మునిసిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్, కాంగ్రెస్ నాయకులు మాణికేశ్వర్ రావు, మహిపాల్ రెడ్డి,బాలరాజు గౌడ్,శ్రీనివాస గౌడ్, నగేశ్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే తన స్వగ్రామమైన సిరణ పల్లి లోని హన్మాన్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. జడ్పి చైర్మన్ సందర్శన ు-నవీపేట మండలంలోని తుంగిణి హన్మాన్ ఆలయాన్ని జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జడ్పి చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట భారాస మండల అధ్యక్షులు నర్సింగ్ రావు, సొసైటీ అధ్యక్షులు అబ్బన్న, పార్టీ నాయకులు తెడ్డు పోశెట్టి, రవీంధర్ ఉన్నారు.

## అంబం గ్రామంలో అలరించిన కుస్తి పోటీలు



**రుద్రూర్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం గ్రామంలో మైసమ్మ వద్ద కుస్తి పోటీలను నిర్వహించారు. పోటిల్లో మల్లాయోధులు ఆసక్తిగా పాల్గొన్నారు. కోటగిరి, వర్ని, రుద్రూర్, బీర్కూర్ మండలాల నుండి మల్ల యోధులు వచ్చి కుస్తి పోటిల్లో పాల్గొన్నారు. పోటిల్లో గెలుపొందిన మల్లాయోధులకు నగదు రూపంలో అందించారు. ఈ కుస్తి పోటీలను సంప్రదాయం ప్రకారం ప్రతి యేటా హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహిస్తామని గ్రామ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శానం పోశెట్టి, కార్యదర్శి కమ్మరి రవి,గ్రామ పెద్దలు పట్టేపు రాములు,మంత్రి గంగారాం , ఆత్కూరి మహేష్, మంత్రి నర్సయ్య, హన్మాండ్లు, తాహెర్, సాయి రెడ్డి, నాగనాథ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు



**రుద్రూర్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలల్లో మంగళవారం హనుమాన్ జన్మోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** ప్రజాస్వామ్యం లో ప్రతి ఓటు కీలకమని , రాజ్యాంగం తమకు కల్పించిన ఓటు హక్కును ట్రాన్స్ జెండర్లు సంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం స్వీప్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఏర్పాటు కార్యక్రమంలో మాట్లాడుతూ ఓటు వేయడానికి వెళితే అందరు తమరిని చులకనగా చూస్తారన్నా అపోహ విడనాడి , ఓటు ప్రాముఖ్యతను తెలుసుకొని ధైర్యంగా ఓటు వేయాలని అన్నారు. జిల్లాలో సుమారు 30 మందికి పైగా ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కు కలిగి ఉన్నారని , గత శాసనసభ ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని ప్రశంసించారు. ఇంకా ఎవరైనా ఓటరుగా మిగిలి ఉంటె వెంటనే ఓటరు హెల్ప్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని, ఈ నెల 25 న ఓటరు తుదిజాబితావిడుదల చేస్తామని అన్నారు.ఓటింగ్ లో పాల్గొనడంపై అవగాహన కలిగి ఉండడంతో పాటు తోటి వారిలో చైతన్యం తెచ్చి మే 13 న జరిగే పోలింగ్ లో వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు, దివ్యంగుల సంక్షేమాధికారి బావయ్య, స్వీప్ నోడల్ అధికారి వెంకటేష్ , ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

## నేడు మాచారెడ్డి మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రచారం ప్రారంభం

– పడగల బాల్ చంద్రం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు



**కామారెడ్డి జిల్లా మాచారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** మాచారెడ్డి ఎక్స్ రోడ్‌లో గంపగోవర్ధన్ మాజీ ప్రభుత్వ విప్ ఆ ధ్వ ర్య ం లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా బుధవారం సాయంత్రం 4-30 ని లకు మాచారెడ్డి ఎక్స రోడ్డు లో కార్యక్రమం కలదు కావున ఇట్టికార్యక్రమం కు ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొననున్నారు. పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ జిల్లా పార్టీ అధ్యక్షులు ముజీభోద్దీన్ పాల్గొంటారు. మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు జడ్పీటీసీ మినకూరి రామ్ రెడ్డి ఉమ్మడి మాచారెడ్డి మండల%శీ% లోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ లు మాజీ సర్పంచ్ లు పార్టీ మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళ నాయకులు గ్రామ నాయకులు పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు.

## మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ కంట్రోల్ రూమ్ తనికి

– కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** కామారెడ్డి కలెక్టర్ లోని మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ కంట్రోల్ రూమ్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 1950 కి వచ్చిన ఫిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. 1950 కు 493 ఫిర్యాదులు వచ్చాయని వాటిని తక్షణమే పరిష్కరించినట్లు తెలిపారు. సి -విజిల్ కు 40 ఫిర్యాదులు గా 30 తక్షణమే పరిష్కారం చేసినట్లు తెలిపారు. పది ఫిర్యాదులు అనవసర ఫిర్యాదులు గా గుర్తించి వాటిని తిరస్కరించినట్లు చెప్పారు. పత్రికల్లో, టీవీ ఛానల్లో వచ్చే ఫేక్ న్యూస్, ఫేడ్ న్యూస్ లు గుర్తించాలని సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా పత్రికల్లో, టీవీ ఛానల్లో రాజకీయ పార్టీలు ప్రకటనలు వేయరాదని తెలిపారు. కార్యక్రమంలో ఎంసిఎంసి నోడల్ అధికారి మురళి కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

– కలెక్టర్ చంద్రమోహన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 23** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయవలసినదిగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మండలంలో, వేల్పుగొండ, వాడి లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం తూకం వేసిన వెంటనే జాప్యం లేకుండా సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మంచినీరు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచి వారికి భరోసా కల్పించాలని సూచించారు. . రైతులు కూడా ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యం తూర్పారబట్టి , 17 శాతం తేమ మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు తేవాలన్నారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ధాన్యం తడవకుండా అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కప్పి ఉంచాలన్నరు. ధాన్యం తడిచిన ఎలాంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని, ఎండబెట్టిన తరువాత కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వంశీ కృష్ణ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- కాకా కుటుంబం చేసిన సేవలు గుర్తు చేసుకోండి:చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్
- గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి:మంత్రి శ్రీధర్ బాబు
- నన్ను గెలిపిస్తే నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా పని చేస్తాను:పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ



**మహాముత్తారం,ఏప్రిల్ 23. ప్రజాజ్యోతి:** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ మంథని ఎమ్మెల్యే ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు కాకా (గడ్డం వెంకటస్వామి) తెలియని వారు ఎవరు లేరని అన్నారు.కాకా కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ప్రాజెక్టుల గురించి వివరించారు.పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు కాకా కుటుంబం ఎన్నో విధాలుగా సేవలు చేసిందని గుర్తు చేస్తారు.కాకా వారసుడిగా రాజకీయాలకు వచ్చిన నేను మీ అండదండలతో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా గెలిచి నా వంతు కూడా కృషిచేశానని గుర్తు చేశారు.కాకా కుటుంబం నుంచి వచ్చిన యువనేత గడ్డం వంశీకృష్ణను మీరు ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ప్రజలకు దుదిల్ల కుటుంబం ఏవిధంగా అండదండలుగా ఉండి సేవలు చేసిందో గడ్డం కుటుంబం కూడా పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు అదే విధంగా సేవలు చేసిందని గుర్తు చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో నాలుగు పథకాలను ప్రారంభించమని తెలియజేశారు.జూన్ లో మరి కొన్ని పథకాలను ప్రారంభిస్తామన్నారు.
దేశవ్యాప్తంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలంటే దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని తెలిపారు.బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధనికులను మరింత ధనవంతులు చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.గత 10 సంవత్సరాలలో గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని దేశంలో నిరుద్యోగం పెరిగిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. పారిశ్రామికవేత్త యువనేత గడ్డం వంశీకృష్ణ చిన్న వయసులో సొంత పరిశ్రమ స్థాపించి 500 మందికి ఉపాధి కల్పించడం గొప్ప విషయమని అభినందించారు.వ్యాపారాలు వదిలిపెట్టి ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చిన గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా గెలిపించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడానికి మనందరం కృషి చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ శ్రీను బాబు

**జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి ఎన్నికల ప్రచార కన్వీనర్ వెంకట్ రెడ్డి**

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజబాబు మండల అధ్యక్షుడు పక్కల సడవలి జడ్పీటిసి శారద దుర్గయ్య ఎంపిపి సుభద్ర సడవలి కో ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్ యూత్ అధ్యక్షుడు వంశీ రాజ్ మండల ప్రచార కమిటీ కార్యదర్శి రాజు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దు



✻ వెంకటాపురం సిఐ బండారి.కుమార్

**వెంకటాపురం ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మంగళవారం వెంకటాపురం సిఐ బండారి. కుమార్ ఆధ్వర్యంలో తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగుంపు గ్రామంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఎవరైనా అనుమానితులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.గ్రామాల్లో ఎవరైనా మావోయిస్టులకు సహకరించినా లేదా ఆశ్రయం కల్పించినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలుబాక బేస్ క్యాంప్ ఎస్సై కే.తిరుపతిరావు, సిఆర్పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బల్విందర్ సింగ్,సివిల్,సిఆర్పి ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

## భారతదేశం అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యం

✻ బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దేశమంత రెడ్డి



**పాలకుర్తి ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి)** భారతదేశం అభివృద్ధి బిజెపి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి తెలిపారు మండలంలోని శాతాపురం మాజీ సర్పంచ్ వేల్పుల లక్ష్మి దేవరాజ్, తిరుమలగిరి గ్రామానికి చెందిన తొర్రూర్ సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు దుంపల సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ నుండి బిజెపి పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షులు దశమంత్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ గత 10 ఏళ్లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. తెలంగాణలో ప్రతి పల్లె కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి చెందాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానమంత్రిగా చేసేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. మండలంలో బిజెపి పార్టీని పటిష్టం చేసి, రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి సత్తా చాటులని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మండల మాజీ కార్యదర్శి కడుదుల నిరంజన్ రెడ్డి, సోమాజీ,వెంకట్ రెడ్డి,ముస్కు మల్లారెడ్డి, బక్క నవీన్, ప్రశాంత్, భూక్య బాలు తదితరులు ఉన్నారు.

# హనుమాన్ మందిరంలో బీజేపీ ప్రత్యేక పూజలు



**తొర్రూరు, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి )** హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం తొర్రూరు పట్టణంలో స్థానిక పాటిమీద హనుమాన్ మందిరం వద్ద బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి నాంది అని తెలిపారు.బీజేపి అభ్యర్థి అరూరి రమేష్ ను గెలిపిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ అభివృద్ధి కి అత్యధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేసే సదవకాశం ఉంటుంది అని తెలిపారు. గుంటూర్ కోడలు కావ్య నజిరుద్దీన్ కావాలో,స్థానికుడు ఓరుగల్లు ముద్దు బిడ్డ అరూరి రమేష్ కావాలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.దేశం మొత్తం బీజేపీ హవా -మోడీ హవా కొనసాగుతోంది అని, ఈసారి ఖచ్చితంగా 400పైగా సీట్లు గెలిచి మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అరూరి గెలుపు కోసం బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా, మండల నాయకులు గడ్డల శేఖర్, గట్ల భరత్, చలువాది సత్యనారాయణ, రాయపురం రాజకుమార్,కాగు నవీన్, జలగం రవి, గంధం రాజు, విజయ్ కుమార్ , శ్రీనివాస్ చారి, కుమ్మరికుంట్ల శివ , శ్రీనాథ్, శ్రీనివాస్, హరీష్, శివసాయి, సిద్ధు , మనోజ్, శోభన్,సాయి వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లి లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

-గండ్ర వెంకటరమణారెడ్డి ప్రధాన అనుచరుడు, సింగిల్ విండో చైర్మన్ నర్సింగరావు కాంగ్రెస్ లో చేరిక

-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 23ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రధాన అనుచరుడు, సింగిల్ విండో చైర్మన్ మండల కేంద్రానికి చెందిన సంపెల్లి నరసింగరావు మంగళవారం తన అనుచరులతో కలిసి భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ..ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయానికి అండగా ఉండి..అప్పుల ఊబిలోకి నెట్టబడ్డ తెలంగాణను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపర్చాలని, రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు భారీ మెజార్టీనిచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కొత్త, పాత అనే తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేసి, మండలంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగేందుకు అందరు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. సంపెల్లి నరసింగరావు వెంట కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మొగుళ్ళపల్లి టౌన్ ప్రెసిడెంట్ ఏలేటి నరసింహారెడ్డి, మొగుళ్ళపల్లి ఉప సర్పంచ్ పడిదల సరోజన-బాపురావు, నాయకులు బత్తిని శ్రీహరి గౌడ్ తో పాటు మరి కొంత మంది నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్ గౌడ్, మొగుళ్లపల్లి మండల నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు తదితరులున్నారు.

## విద్యార్థుల పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణి



**పాలకుర్తి ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి)** నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్- మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ సేవలోభాగంగా మంగళవారం మండలంలోని వావిలాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నర్సయ్య మాట్లాడుతూ, కృషి, పట్టుదలతో శ్రమించి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్, సీనియర్ రీసెర్చ్ ఇంజనీర్, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థి ఫౌండేషన్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ ఇస్లావత్ సుమన్ ఆదేశాలతో దాత సురేష్ బిజ్జం బెంగళూరు సహకారంతో ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తులో ఫౌండేషన్ పాఠశాల లైబ్రరీ, ఎన్.ఎమ్.ఎమ్.ఎస్. స్కాలర్షిప్, పాలిటెక్నిక్, కౌన్సిలింగ్, కెరీర్ గైడెన్స్, ఐఐటి జెఇఇ ఫౌండేషన్ తో ఇంకా ఎన్నో సేవ కార్యక్రమాలకు సహకారం ఫౌండేషన్ అందిస్తుందని తెలిపారు. ఫౌండేషన్ విద్యార్థులకు ఏలాంటి సహకారం కావాలన్న ఫౌండేషన్సహకరిస్తుందని అన్నారు.ఫౌండేషన్ సేవ కార్యక్రమాలను రజిత కోఆర్డినేట్ చేస్తుధన్నారు.ఈ కార్యక్రమంలో సిఎమ్ఓ నర్సింహారావు,ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, రంగచారి, సోమనినాయక్, కొండయ్య, సధానందం, సోమ మల్లయ్య, ఏఏపిసి చైర్పర్సన్ కొనుకటి రాణి, పిఇటి రజిత, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలి....

- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** ఇటీవల రాష్ట్రంలో జిల్లాలో అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది గురి అవుతున్నారు. ఐకెపి కేంద్రాల్లో వరి ధాన్యము ను వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు ఉపయోగపడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి మాట్లాడుతూ రబీ సీజన్లో వేసిన వరి మొక్కజొన్న తదితర పంటలకు నీరు అందక అక్కడక్కడ చేతికి వచ్చిన పంటలు ఎండిపోవడం జరిగింది.అట్టి పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిక్షపతి డిమాండ్ చేశారు.ఎన్డీఏ ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి కేంద్రంలో అధికారం ఉంది.. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నిరుద్యోగులకు అందిస్తామని,విదేశాల్లో నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పౌరునికి 15 లక్షల రూపాయలు అందిస్తామని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని,వ్యవసాయకూలి ల ను ఆదుకుంటామని చెప్పి, ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను నిర్వీర్యం చేసి ప్రైవేటు పెట్టుబడుదారులకు ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెట్టి ,లక్షల కోట్ల రూపాయలు రాయితీల పేరు మీద కేంద్రం కార్పొరేటర్ రంగాన్ని కి పెద్దపీట వేస్తూ ప్రజల సంక్షేమాన్ని మరిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు.
ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన నుండి దళితులపైన ఆదివాసుల పైన ముస్లిం మైనార్టీల పైన, క్రిస్టియన్స్ పైన, హత్యలకు జరిగినన కూడా స్పందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజాస్వామ్యం రక్షించడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు.ప్రపంచంలో భారత రాజ్యాంగం పెద్దది ఆయన ఈ దేశంలో రాజ్యాంగం మీద అనేక దాడులు జరుగుతున్నా కూడా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ఉంది.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం రక్షించడం కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడు కోసం ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్యా వైద్యం అందించిన కోసం ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ ప్రజలను కోరుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, నాయకులు నిమ్మల మనోహర్ ,గడ్డం. రాజనర్సు, మర్రి విజయ్, అంబాల స్వామి, తొండ మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలను దర్శించుకున్న జడ్పీ చైర్మన్ పిఆర్ఓ రవితేజ

- గ్రామదేవతల ప్రతిష్టాపనకు విరాళం అందించిన పిఆర్ఓ

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** ములుగు మండలంలోని రాయినిగూడెం గ్రామంలో గ్రామదేవతలైన పోచమ్మ, బొడ్రాయి,హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు గత మూడు రోజులుగా అట్టహాసంగా జరుగుతున్నాయి.ఈ కార్యక్రమాలకు ములుగు జడ్పీ చైర్మన్ పిఆర్ఓ జంగిలి రవితేజ హాజరై గ్రామ దేవతలను దర్శించుకున్నారు. అనంతరం తన వంతు విరాళాన్ని అక్కడి గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ఆగబోయిన వెంకన్న,ఆగబోయిన సాంబయ్య,పాయం నరేష్, ఎండి అక్బర్ పాషా,దామర నేని రవీందర్ రావు,మాజీ సర్పంచ్ ఈసాల చంద్రయ్య, వాసం పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైళ్లలో సాధారణ భోగీలను ఐదుకు పెంచాలి



**తొర్రూరు, ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి )** ప్రతీరైలులో సాధారణ భోగీ ల సంఖ్యను ఐదుకు పెంచాలని ఐదు సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త ఉద్యమ కార్యక్రమములో భాగంగా మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రం లో సాధన కమిటీ కోర్ కమిటీ సభ్యుడు వన్నాల సాగర్ ఆధ్వర్యంలో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల గాంధీ మార్గంలో ఉద్యమాన్ని వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు దేశవ్యాప్తంగా సుమారు 30 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా, ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఆగమ్య గోచరంగా ఉంటుందని ,సీట్లు తక్కువగా ఉండటం,బోగీల్లో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ అంశాన్ని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా - టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్ ,న్యూఢిల్లీ-110011. చిరునామాకు మన బాధను, డిమాండ్ ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని కోరారు. వివరాలకు 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు సీనియర్ సిటిజన్స్ ఉత్తరాలు రాసి పోస్ట్ డబ్బాలో వేశారు. ఈ కార్యక్రమంలో వంగా అమరేందర్ ,చంద రాజు , లాడెన్ వెంకన్న , సుంకా సందీప్, బోమ్మడి రమేష్, శ్రీనివాస్, రామయ్య, సునీల్ నాయక్ తదితరులు సుమారు 200 మంది ఉత్తరాలు రాసి పోస్ట్ డబ్బాలో వేశారు.

## కడియం కావ్య గెలుపుకై యువత కృషి చేయాలి

**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 23ప్రజాజ్యోతి:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు కష్టపడి పని చేసి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకై శక్తివంచన లేకుండా కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేరుగు సురేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6గ్యారెంటీ పథకాలను ఇంటిటికి చేరేవిధంగా కృషి చేయాలని 6గ్యారంటీ పథకాలను అమలుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయాలంటే యూత్ కాంగ్రెస్ నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు.

# మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందాం

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి ):** నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ips అధికారులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను జిల్లా ఎస్పీ గారు మహబూబాబాద్ జిల్లా టౌన్ పోలీస్ స్టేషన్లో అధికారులతో కల్సి అవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే రీతి రూపొందించిన ఈ వాల్‌పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. తద్వారా వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని. గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని. అధే విధంగా మత్తు పదార్థాల కట్టడి కోసం పోలీస్ అధికారులు మరింత శ్రమించించాల్సిన వుందని. గంజాయి రహిత జిల్లా మనందరి లక్ష్యమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టాస్క్ ఫోర్స్ డిఎస్పీ గండ్రతి మోహన్, సైబర్ క్రైమ్ డిఎస్పీ, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మరిపెడ సీఐ హతిరం నాయక్, తొర్రుర్ సీఐ సంజీవ అధికారులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళి నాయక్

**కేసముద్రం, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** మండలం లోని వెంకటగిరి గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు తండా లో దుర్గమ్మ నూతన విగ్రహ ప్రతిస్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, బోడ విక్కి,గ్రామ పార్టీ అధ్యక్షులు మర్రి వెంకట్ రావు,మంగ యాక్కయ, విక్రమ్ రావు, మోహన్ రెడ్డి, దుండి మధుకర్, వెంకట్ రెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డీ ఆధ్వర్యంలో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నామినేషన్ లో పాల్గొన్న పరిగి బిఆర్ఎస్ శ్రేణులు

పరిగి, ఏప్రిల్ 23 : (ప్రజా జ్యోతి)

చేవెళ్ల ఎంపీ గా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గెలిపించికొని తెలంగాణాలో సామాజిక న్యాయాన్ని పొందుదాం అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం రాజేంద్ర




నగర్ లో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డీ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నామినేషన్ సందర్భంగా పరిగి నియోజకవర్గం నుండి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పరిగి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్. ఆంజనేయులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీన్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, రవికుమార్, కిరణ్, టి.వెంకటేష్, బొంబాయి నాగేశ్వర్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరుల పాల్గొన్నారు.

## మోమిన్ పేటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మోమిన్ పేట ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)

మోమిన్ పేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో



హనుమాన్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా టేకులపల్లి, ఎంకతల గ్రామాలలోని హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా చదువుతూ, ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు చేశారు. భక్తులు కాషాయపు జెండాలు కట్టుకొని భజనలు చేస్తూ గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేత..

పరిగి, ఏప్రిల్ 23 : (ప్రజా జ్యోతి)

విద్యా సంవత్సరం 2023-24 గాను చదువుకున్న విద్యార్థులకు విద్యా సంవత్సరం చివరి రోజు 23 ఏప్రిల్ మంగళవారం తరగతుల వారిగా ఉ





పాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ కార్డులను అందజేసినట్లు మండల విద్యాధికారి హరిచంద్ర తెలిపారు. అలాగే చివరి రోజు పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ కూడా నిర్వహించటం జరిగిందని, విద్యార్థుల యొక్క విద్యా స్థాయి ఏ విధంగా ఉందో వారికి ప్రోగ్రెస్ కార్డులు వారి తల్లి తండ్రుల సమక్షంలో అందించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాలలు ప్రారంభించినట్లు విద్యాధికారి హరిచంద్ర తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి తమ యొక్క విద్యా ప్రమాణ స్థాయిలను మెరుగు పరుచుకునేందుకు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లి తమ విద్యా ప్రమాణాలను పెంచుకునేందుకు క్రమంతప్పకుండా, క్రమశిక్షణగా పాటించిన విద్యార్థులకు మండల విద్యాధికారి హరిచంద్ర అభినందించారు. రాబోవు పై తరగతులలో కూడా క్రమం తప్పకుండా విద్యార్థులను బడులకు పంపాలని పేరెంట్స్ కి మండల విద్యాధికారి సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన విద్యను విద్యార్థులకు బోధించడంలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరికీ మండల విద్యాధికారి హరిచంద్ర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎబ్బనూర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

ధారూర్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు శివాలయ, హనుమాన్ మందిరంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు.ఈ సందర్భంగా యజ్ఞ కార్యక్రమం నిర్వహించి దేవతలకు పూజలు అర్పించారు. శివపార్వతులను విధుల గుండా ఊరేగించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,గ్రామ పెద్దలు పట్లోళ్ల దివాకర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,కమలాకర్ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి,చాకలి మల్లేశం,కుర్వ బీరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బోటింగ్ లో అన్ని వర్గాల వారికి సమాన అవకాశలు కల్పించిన ఘనత మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికే దక్కుతుంది


- యువతి యువకులకు ఉపాధి కల్పించడం గొప్ప విషయం,
- ఆరోపణలు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నాం లైప్ గార్డ్స్,
- 40 మంది నిరుద్యోగ యువతీ యువకులకు దారి చూపిన గొప్ప వ్యక్తి,
- విలేకరుల సమావేశంలో కోట్ పల్లి బోటింగ్ లైఫ్ గార్డ్స్,

ధారూర్ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)

కోట్ పల్లి ప్రాజెక్ట్ లో ఏర్పాటుచేసిన బోటింగ్ లో అన్ని వర్గాల



వారికి సమాన అవకాశాలు కల్పించిన ఘనత చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికే దక్కుతుందని వారు లైఫ్ గార్డ్స్ కొనియాడారు. మంగళవారం నాడు కోట్ పల్లి ప్రాజెక్ట్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా బోటింగ్ లైఫ్ గార్డ్స్ పలువురు మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేసిన జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బోటింగ్ లో అన్ని కులాల వారికి సమాన అవకాశలు కల్పించారని ప్రస్తుతం 40 మంది యువతి యువకులు పనిచేస్తున్నామని బోటింగ్ లో కుల మత ప్రాంత భేదాలు లేకుండా అన్ని వర్గాల యువతకు ఉపాధి కలుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇట్టి బోటింగ్ లో నర్సాపూర్,గడ్డమీదిగంగారం, రుద్రారం,నాగసముందర్ కోట్ పల్లి,అన్నా సాగర్,గ్రామాల వారికి ఉపాధి కల్పించడం గొప్ప విషయం అని వారు కొనియాడారు.ఇంత మంచి కార్యక్రమం చేపట్టినందుకు ప్రశంసించవలసింది పోయి ఆరోపణలు చేయడాని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని విమర్శలు చేయడం మాని సలహాలు సూచనలు ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బోటింగ్ లైఫ్ గార్డ్స్ సిహెచ్.అనిల్,వై మల్లేష్ యాదవ్,గొల్ల దేవమ్మ,గొల్ల అనిత, కుమ్మరి రవికుమార్, సిహెచ్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



బోటింగ్ లో గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్నానని మహిళలకు కూడా అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందని పురుషులతో సమానంగా వేతనం ఇవ్వడం జరుగుతుందని బోటింగ్ లో పనిచేస్తూ మా కుటుంబాలను పోషించుకుంటున్నాం

లైఫ్ గార్డ్స్ గొల్ల దేవమ్మ



నేను కోట్ పల్లి ప్రాజెక్టులో గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నానని అందరిని సమాన అవకాశాలు కల్పించి జీవనోపాధి చూపించిన గొప్ప మనసున్న మంచి వ్యక్తి కొండ విశ్వేశ్వర్ రెడ్డి.

లైఫ్ గార్డ్స్ మహమ్మద్ నవాజ్

## బషీరాబాద్ మండలంలో బిజెపిలో చేరిన ముగ్గురు బిఆర్ఎస్ పార్టీ మాజీసర్పంచులకు, మాజీఎంపీటీసీకి, పార్టీ కండువాకప్పి ఆహ్వానించిన చేవెళ్లఎంపీ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి,

బషీరాబాద్ ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి

బషీరాబాద్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముగ్గురు మాజీ సర్పంచులు,మాజీఎంపీటీసీ, కాశీపూర్ సర్పంచ్ వెంకటయ్య, పార్వత్ పల్లి సర్పంచ్ భర్త పాష, జీవన్గి మాజీ ఎంపిటిసి భర్త మల్లప్ప షావుకారి, మంతటి మాజీ సర్పంచ్ దశరథ ఆధ్వర్యంలో 50మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, మంగళవారం రోజు తాండూర్ మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీసర్పంచులకు, ఎంపిటిసిలకు, బిఆర్ఎస్ కార్యకర్తలకు, బిజెపిపార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది, కేంద్రంలో మూడోసారి నరేంద్ర మోడీ తప్పకుండా ప్రధానమంత్రి అవుతారు, ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి కమలం పువ్వుకు ఓటేసి భారీ మెజార్టీతో చేవెళ్ల గడ్డమీద బిజెపి జెండాఎగురవేస్తమని పేర్కొన్నారు, రాష్ట్రంలోసాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారనిఅన్నారు.ఈ కార్యక్రమంలో పంతుల ప్రభాకర్, సంఖం చిన్న నరసప్ప



బుడగ జంగం, బోయిని వెంకటేష్, తలారి నర్సింలు, సంఖం నరసింహులు, నాటకారి అనిల్,తలారి మోహన్,నరేష్, విజయ్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమములో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేటర్లు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో బాగంగా వారికి మద్దతుగా రాజేంద్ర నగర్ నియోజవర్గంలోని బుద్వేల్ లో నిర్వహించిన



రోడ్ షో లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య,ఎమ్మెల్సీలు సురభివాణి దేవి, దాయనంద్ గుప్తా,మాజీ ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి,పైలెట్ రోహిత్ రెడ్డి,మెతుకు ఆనంద్, కార్పొరేటర్లు హమీద్ పటేల్,రాగం నాగేందర్ యాదవ్,జూపల్లి సత్యనారాయణ,నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,సింధు ఆదర్శ్ రెడ్డి,రోజాదేవి రంగారావు,మంజుల రఘునాథ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సాయి బాబా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ గారిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని,బీసీ అభ్యర్థి శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అందరూ కలిసి కట్టుగా పనిచేసి ,సమిష్టి కృషి తో పని చేద్దాం అఖండ మెజారిటీతో గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,మాజీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,,వార్డ్ మెంబర్లు,ఏరియా కమిటీ ప్రతినిధులు,ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేయభిలాషులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ,మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## కొండ గెలుపు కోసం బిజెపి ఇంటింట ప్రచారం

### చేవెళ్లలో కొండ గెలుపు పక్క : బిజెపి మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి

చేవెళ్ల ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):

చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఇంటింట ప్రచారం నిర్వహించి బిజెపి పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్లలో బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి పక్క అన్నారు. ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. దేశాభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. మోడీ దేశంలో అనేక సంస్కరణలను తీసుకువచ్చి ప్రపంచంలోనే దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టారన్నారు. దేశ రక్షణకు బిజెపి కంకణం కట్టుకుందన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని మోడీకి కానుకగా ఇద్దామని అన్నారు. బిజెపి అనుబంధ సంఘాల కార్యకర్తలు కొండ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి అనంత్ రెడ్డి, కిచెన్న గారి వెంకటరెడ్డి, మాల్గరీ వైభవ్ రెడ్డి, శ్రీను, బండారి శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, అల్లవాడ శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మైపాల్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా...!

### కేరెల్లి మెయిన్ రోడ్డు పక్కనే ఉండడంతో దాని విలువ రూ. 1.5 కోట్లు పై మాటే

### - సమాధులను కూల్చి మరి కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి

### - అధికారుల కనుసన్నలలోనే కబ్జా జరుగుతుందన్న ఆరోపణలు

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):

భూముల ధరలకు రెక్కలు రావడంతో అక్రమార్కులకు కాళీ జాగా ఎక్కడ కనిపిస్తే అక్కడ కబ్జాలకు పాల్పడుతూ రెచ్చిపోతున్నారు. చివరికి ప్రభుత్వ భూములలో ఉన్న సమాధుల స్థలాలను కూడా వదలడం లేదు. తాజాగా వికారాబాద్ జిల్లా ధారూరు మండల పరిధిలోని కెరెల్లి గ్రామ శివారులో అనంతగిరి గుట్ట సమీపంలో రోడ్డు పక్కనే పానాది భూమి సుమారు 7 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమి కలదు. అయితే దానికి అనుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన సలీం అనే వ్యక్తి సర్వే నంబర్ 64 పట్టా భూమి ఉంది. అతడికి సమాధులు ఉన్న ప్రభుత్వ పానాది భూమిపై కన్ను పడినట్టుంది. ఆక్రమించిన భూమి అర ఎకరం పైనే ఉంటుంది మార్కెట్లో దాని విలువ కోటి రూపాయల పైనే పలుకుతుంది. అనంతగిరి నుండి తాండూర్ వెళ్లే మెయిన్ రోడ్డు ప్రాంతం కమర్షియల్ గా భవిష్యత్తులో ఉపయోగకరంగా ఉంటుందని





ఆలోచించాడు. అయితే అదే గ్రామానికి చెందిన బాల్రాజ్ గౌడ్ అతని అవ్వ తాతలకు చెందిన సమాధులను తొలగించి ఆ భూమిని కబ్జా చేసేందుకు జెసిబి తో చదును చేశాడు. బాల్ రాజ్ అనే వ్యక్తికి వారసత్వ భూములు గ్రామంలో లేక పోవడంతో ప్రభుత్వ పాణాది భూమి లో (సర్వే నెం లేదు) వారి తాత,అవ్వలను సమాధి చేసి ప్రతి ఏటా నివాళులు అర్పిస్తారు. ఆ సమాధులను లేకుండా జేసిబి తో తొలగించి ప్రభుత్వ భూమిని కబ్జాకు ప్రయత్నం చేశాడు. అతనికి స్థానిక రెవెన్యూ అధికారులు అండదండలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమాధులు కూల్చినందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారి సలీం అనే వ్యక్తి పై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి అట్టి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## సమ్మర్ లో విద్యార్థులు సమయం వృధా చెయ్యకూడదు

### రాజాపూర్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ గణిత మెటీరియల్ పంపిణీ చేసిన ఉపాధ్యాయులు

రాజాపూర్ ఏప్రిల్ 23( ప్రజాజ్యోతి ):

మంగళవారం నుండి రాష్ట్రంలో పాఠశాలలకు ఎండాకాలం సెలవు



ప్రకటించడంతో విద్యార్థులు సమయాన్ని వృధా చెయ్యకుండా తెలుగు,ఇంగ్లీష్,సెన్స్,గణితం మీద విద్యార్థులు పట్టు సాధించేందుకు అందులో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత సమ్మర్ స్పెల్ మెటీరియల్స్ ను గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు హనుమప్ప, ఎల్లయ్య,వేంకటేశ్వర్ శట్టి మరియు ఛాత్రోపాధ్యాయులు సతీష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రక్షించవేమయ్యా శ్రీరామదూత

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" పద్మావతి కాలనీ హనుమాన్ దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నందిగామ, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):

జై చిరంజీవ జగదేకవీర అసహాయ శూర అంజని కుమార.. రక్షించవేమయ్యా శ్రీరామదూత అంటూ భక్త బృందం ఆంజనేయస్వామిని పూజలతో తరించింది. హనుమాన్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీలో గల హనుమాన్ దేవాలయంలో స్థానికులు పెద్ద ఎత్తున జయంతి కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో జయంతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి సామరస్యం విరజిల్లుతుందని శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రత్యేక పూజలు, సత్కారాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నిర్వాహకులు లక్కాకుల రమేష్ కుమార్, రఘుమా రెడ్డి, పెంటయ్య, నరసింహ, హరిబాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య తదితరులు హాజరయ్యారు.



# చేనేతల కష్టాలు వింటే గుండె బరువెక్కుతుంది

- కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టండి
- చేనేతల వస్త్రాలు ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలి
- నేతన్నలను పట్టించుకోని కాంగ్రెస్ కి సిగ్గుండాలి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్23( ప్రజా జ్యోతి):** చేనేతల పరిస్థితి చూస్తే మనసు చెల్లించిపోతుందని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు... మంగళవారం జమ్మికుంట పట్టణంలోని చేనేత సొసైటీ ని సందర్శించిన పాడి కౌశిక్ రెడ్డిమాట్లాడారు. ఒక్క జమ్మికుంట చేనేత సొసైటీ లోనే సుమారు 80 లక్షల స్టాక్ మిగిలి ఉందని దీంతోపాటు హుజరాబాద్ నియోజకవర్గం లో అన్ని సొసైటీలను కలుపుకొని సుమారు 6 కోట్ల స్టాకు కొనుగోలు చేయకుండా మిగిలి ఉందని అన్నారు... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 15 కోట్ల వరకు స్టాక్ ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జిల్లాలోని చేనేతల వస్త్రాలు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేనేత కార్మికులకు అండగా ఉండి వారి ఉత్పత్తి చేసిన స్టాక్ మొత్తం కొనుగోలు చేసి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. చేనేత కార్మికులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల బీమా కూడా కేసీఆర్ పాలనలో ఇచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చేనేత కార్మికులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. చేనేత కు సంబంధించిన మంత్రికి కూడా కనీసానికి వారి బాధల పట్ల అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి వారికి ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. చేనేతలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలోని చేనేతలంతా కర్రు కాల్చి వాతపెట్టాలని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు తయారుచేసిన వస్తువులని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు తోపాటు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు...

# కుప్పకూలిన ఓడెడ్ వంతెన

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపం
- ఓడేడ్ వంతెనకు పట్టిన గ్రహణం.. తప్పిన ప్రాణ నష్టం





**మంథని /ముత్తారం, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** ఓడేడ్ మానేరు నదిపై నిర్మిస్తున్న వంతెన సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వెరసి వంతెనకు గ్రహణం పట్టింది. వంతెన కూలిన సమయంలో జన సంచారం లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. వంతెన నిర్మాణం పూర్తికాకముందే కూలిపోయిందంటే పనుల నాణ్యత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సరిగ్గా 8 ఏళ్ల క్రితం 2016 ఆగస్టు 4న అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అప్పటి మంథని ఎమ్మెల్యే, ప్రస్తుత పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ ఈ వంతెనకు శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి నిర్మాణానికి 47.7 కోట్లు మంజూరు చేశారు. బ్రిడ్జి నిర్మాణంతో దూర భారం తగ్గుతుందని ఇరు జిల్లాల ప్రజలు ఆశించారు.ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో ప్రజల రాకపోకలు సాగించాలంటే హుజూరాబాద్ లేదా పరకాల మీదుగా చుట్టూ తిరిగి పోవాల్సిన పరిస్థితి ఉంది. బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించిన కాంట్రాక్టర్ పిల్లర్ల దశ వరకు నిర్మాణం చేసినా నిర్లక్ష్యం గ్రహణం వీడలేదు. నిర్మాణం పనులు నత్త నడకన సాగుతూ ముందుకు వెళ్లలేక పోవడానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో పాటు నిధుల కొరత కూడా వెంటాడుతుందని అంటున్నారు. నిర్లక్ష్యం ఖరీదు 8 ఏళ్లు అయినా పనులు మాత్రం పిల్లర్ల స్థాయిని దాటి ముందుకు సాగలేదు. వంతెన నిర్మాణాన్ని దక్కించుకున్న కాంట్రాక్టర్ గడువు పొడిగిస్తూ జాప్యానికి కారణమయ్యాడు. కనీసం 60 శాతం పనులు కూడా పూర్తి కాకపోవడానికి పాలకుల, అధికారుల నిర్లక్ష్యానికి బ్రిడ్జి నిర్మాణం అద్దం పడుతుంది. మానేరు నదిపై చేపట్టిన వంతెన ఆగమేఘాలపై నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నది. నత్త నడకన నడుస్తు పిల్లర్ల దశ చేరుకునేసరికి ఏడేళ్లు పట్టింది. పూర్తి కావడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందో అని ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. బ్రిడ్జి నిర్మాణం ఎలా పూర్తవుతుందని సతమతమవుతున్న తరుణంలో బ్రిడ్జి ఒక్కసారిగా నేలకూలి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. బ్రిడ్జి నిర్మాణం అంతుచిక్కని బేతాళ కథలా, తెలుగు సీరియల్ కథలా మారిపోయింది. ఎనిమిదేళ్లుగా ఎవరికి ప్రయోజనం చేకూర్చని మానేరు బ్రిడ్జి నిర్మాణం పనులను బ్రిడ్జి నిర్మాణం పనులను మరో కాంట్రాక్టర్ కు ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయవలసిన అవసరం ఉంది.

# ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆదుకోవాలి



- ప్రజా సంఘాల డిమాండ్

**మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** వడదెబ్బతో మృతి చెందిన ఉపాధి హామీ కూలి అక్కపాక లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి ఉపాధి హామీ పని ప్రదేశంలో మంగళవారం వడదెబ్బతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు సంఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ పని ప్రదేశంలో టెంట్ వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని పలు మార్లు అధికారులకు విన్నవించి నప్పటికి ఉపాధి హామీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్లనే సంఘటన జరిగిందన్నారు. చనిపోయిన లక్ష్మి కుటుంబానికి 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం నుండి అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉపాధి హామీ పథకం నుండి వచ్చే సహాయాన్ని వారం రోజుల్లోనే అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు అర్ల సందీప్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోరంకల సురేష్ లు ఉన్నారు.

# ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యత

- స్వీప్ ఆద్వర్యంలో సఖీ కేంద్రంలో అవగాహన సదస్సు





**సిరిసిల్ల, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు సిరిసిల్లలోని సఖీ కేంద్రంలో 'ఐ ఓటు ఫర్ ష్యూర్' ఓటు హక్కు నా బాధ్యత' పై దివ్యా%శీ%గులకు అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు ఓటరు హెల్ప్ లైన్, సాక్షం యాప్, పోలింగ్ కేంద్రాల్లో దివ్యా%శీ%గులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హెూం ఓటింగ్ సదుపాయంపై వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టే శ్రీనివాస్, డీడబ్ల్యూఓ లక్ష్మీ రాజం, పలువురు దివ్యా%శీ%గులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న సేవలో దేవాదాయ కమిషనర్ హనుమంతరావు

- చిన్న హనుమాన్ జయంతికి అన్ని ఏర్పాట్లు
- భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకుంటున్నారు





**మల్యాల, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయస్వామిని మంగళవారం దేవాదాయ, శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు దర్శించుకున్నారు.ఆలయ వేద పండితులు అర్చకులు అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. దర్శనానంతరం కమిషనర్ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని, భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా అధికారులు కల్పించడం జరిగిందని తెలిపారు.చలువ పందిళ్ళు,త్రాగు నీరు,షవర్లు, టాయ్ లెట్స్,పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారని.ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి వేములవాడ డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్ ను నియమించామని, ఆయన గత మూడు రోజుల నుండి మకాం వేసి అన్నీ పనులను పర్యవేక్షిస్తున్నారు తెలిపారు. కాలినడకన వచ్చే భక్తులకు చలి వెంద్రాలు ఏర్పాటుచేశారు తెలిపారు.వచ్చే జూన్ మొదటి వారంలో పెద్ద హనుమాన్ జయంతి నీ నిర్వహించడానికి సమాయత్తం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్,ఆలయ ఈఓ చంద్ర శేఖర్,డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్,వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యమంటే...

# రైతుల నోట్లో మట్టికొట్టడమేనా

- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్
- కాంగ్రెస్ హామీలు నీటిమూటలే
- మానకొండూర్ మండలం ముంజంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన
- ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెడుతోంది
- కొనుగోళ్లు ఇంకెన్నడూ చేస్తారు - రెండు లక్షల రైతు రుణమాఫీ ఏమైంది
- ప్రభుత్వం రైతులను కల్లాల్లో కన్నీళ్లు పెట్టిస్తోంది
- కౌలు రైతుల బ్రతుకులు దుర్భరంగా మారాయి





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** మార్పు తెస్తాం...అందరిని ఉద్ధరిస్తాం.. రైతు రాజ్యం తెస్తాం..రైతుల బాధలు తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం మానకొండూర్ మండలం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనడంతో పాటు క్వింటాలుకు రూ.500ల భోనస్ ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు తీరా అధికారంలోకి వచ్చాక వచ్చే పంట నుంచి భోనస్ అనడమేంటని సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే గాలిమాటలే అన్నట్టుగా ఉందన్నారు. భోనస్ పైసలు దేవుడెరుగు కానీ ఉన్న ధాన్యమే కొంటలేరని...కొనుగోలు కేంద్రాల్లో గొనె సంచులు అందుబాటులో లేవని...ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదన్నారు.డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్లు వేస్తున్నారని అన్నారు. కౌలు రైతులకు రూ.12వేల సాయం చేస్తామని నోరుమెదపడం లేదన్నారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళకు వేగవంతంగా పూర్తి చేయాలని..ఇప్పటికే అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి పోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు,జడ్పీటీసి శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా పెద్దూరు శ్రీ రేణుక

# ఎల్లమ్మ జమదాగ్ని కళ్యాణ మహోత్సవం

- మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక పూజలు



**సిరిసిల్ల, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పట్టణం పెద్దూరు గ్రామంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదాగ్ని కళ్యాణ మహోత్సవం, సిద్దోగం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణలు హజరై, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు, గడ్డం నరసయ్య వైద్య శివప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, ఎల్లే లక్ష్మీనారాయణ, గంభీరావుపేట ప్రశాంత్ గౌడ్, మేన ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- రానున్న వర్షాకాలం దృష్ట్యా హెూమ్ గార్డ్సకి రెయిన్ కోట్స్ అందజేత



**సిరిసిల్ల, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా రానున్న వర్షాకాల సమయంలో విధినిర్వహణలో భాగంగా ధరించడానికి హెూంగార్డ్స్ సిబ్బందికి జిల్లా పోలీస్ కార్యాలయంలో రెయిన్ కోట్స్ అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ హెూమ్ గార్డ్స్ సిబ్బందికి మునుపెన్నడు లేనివిధంగా స్వెట్టర్స్,యూనిఫామ్, షూ, రాయితితో కూడిన హెల్త్ కార్డ్స్ తో పాటుగా ట్రాఫిక్ డ్యూటీ లు నిర్వహించే సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్, వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగిందని, రానున్న వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో ఉన్న హెూం గర్డ్స్ సిబ్బంది కి రెయిన్ కోట్స్ అందజేయడం జరిగిందన్నారు. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని, అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించే సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పని చేస్తున్న గార్డ్స్ అన్ని రకాల వసతులు కల్పిస్తూ అండగా నిలుస్తూన్న జిల్లా ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, హెూమ్ గార్డ్ ఆర్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, హెూమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత బస్సు కింద పడ్డ భక్తుడు.. నుజ్జు అయిన కాళ్ళు



**మల్యాల, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి)** చిన్నహనుమాన్ జయంతి సందర్భంగా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన భక్తుడు మంగళవారం ప్రమాదానికి గురయ్యాడు.వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన లక్ష్మణ్ (55) కుటుంబంతో కలిసి దిగువ కొండగట్టు నుండి గుట్ట పైకి ఏర్పాటు చేసిన ఉచిత బస్సు చక్రాల కింద పడడంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. ప్రమాదానికి గురైన భక్తుడిని చికిత్స నిమిత్తం 108 లో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# బాలికల సంరక్షణ పథకం ద్వారా మ్యూచువల్ పండ్‌కు బ్రేక్

- జిల్లా కలెక్టర్‌కు లేఖ వ్రాసిన 35 వార్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ

**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి):** 2005 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో ప్రభుత్వం ఆడపిల్లల సంరక్షణ కొరకు బాలిక సంరక్షణ పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్క ఆడపిల్ల ఉన్న వారికి ఆడపిల్ల పేరు మీద ఒక లక్ష రూపాయలు 18 సంవత్సరాలు నిండినవారికి ఇవ్వాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇద్దరు ఆడ పిల్లల ఉంటే 18 సంవత్సరాలు నిండిన తర్వాత 30 వేల రూపాయలు వచ్చే విధంగా బాండ్లను ఇవ్వడం జరిగిందని ఈ డబ్బులు పిల్లల పెళ్ళిళ్లకు చదువుల కొరకు ఇవ్వగా ఇప్పుడు కొంత మంది పిల్లల బాండ్ల మెచ్యూరిటి పూర్తి అయిన కూడ డబ్బులు ఇవ్వడం లేదని ఈ బాండ్లు కూడ ఆడపిల్లల పేర్ల మీద ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ డబ్బుల కొరకు తల్లిదండ్రులు ఐసిడిఎస్ ఆఫీస్ ఎల్ఐసి ఆఫీస్ చుట్టూ ఎన్ని సార్లు తిరిగిన ఎటువంటి ప్రయోజనం లేదని వాపోతున్నారు. బాధితులు ఎన్ని సార్లు తిరిగిన మేము డబ్బులు ఇవ్వలేమని ఐసీడీఎస్ ఆఫీస్ మరియు ఎల్ఐసి ఆఫీస్ వారు చెప్పడంతో తల్లిదండ్రులు చాల ఇబ్బంది పడుతున్నారని డబ్బులు ఎందుకు రావడం లేదని అధికారులను అడిగితే ప్రభుత్వం ఎల్ఐసి వారికి చెల్లించాల్సిన రూపాయలు చెల్లించకపోవడం వల్ల అని అధికారులు అంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎల్ఐసి వారికి డబ్బులు అందే విధంగా ప్రభుత్వానికి లేఖ రాసి తల్లితండ్రుల ఆందోళన తీర్చగలరని తల్లిదండ్రుల అందరి పక్షనా 35 వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా విన్నవించారు.


ధృవపత్రం
KASTHURI VARSHITHA
VENKATA RAMANA — FATHER
LAXMI — MOTHER
GENERAL
KASTHURI VARSHITHA
VENKATA RAMANA
PADMANAGAR
PADMANAGAR
JAGITIAL
KARIMNAGAR

# హస్తం గుర్తుకు ఓటు వేసి బలరాం నాయక్ నీ గెలిపించండి : తుమ్మల

దుమ్ముగూడెం, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి
కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుని కాంక్షిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో మంగళవారం జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక ఆసక్తికరమైన ప్రకటన చేశారు. మావోయిస్టు పార్టీ ఏ ప్రజల బాగు కోసం అడవిలో ఉండి పోరాడుతుందో అదే ప్రజల అభివృద్ధి కోసమే తాము కష్టపడుతున్నామని అందుకే ఎన్నికలకు ఎలాంటి ఆటంకం కల్పించవద్దని మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం లో ఉన్నప్పుడు బలరాం నాయక్ అనేక అభివృద్ధి పనులు భద్రాచలంలో చేయించారు. రెండవ బ్రిడ్జి మరియు కరకట్ట అభివృద్ధి బలరాం నాయక్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు వచ్చినవే. మా అన్న నందమూరి తారక రామారావు దయవల్ల ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు లభించింది. సీతమ్మ సాగర్ పూర్తి చేస్తే ఎత్తిపోతల పథకం ద్వారా 10 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవచ్చు. భద్రాచలం నుంచి రాజమండ్రి కి నేషనల్ హైవే ఏర్పాటు చేసుకున్నాం ,భద్రాచలం నుంచి జగదల పూర్ వరకు నేషనల్ హైవే ఏర్పాటు చేసుకున్నాం. నెల రోజులు కార్యకర్తలు పని చేసి బలరాం నాయక్ నీ గెలిపించండి మీకు మేము అందరం జీతగాళ్ళ లాగా పని చేస్తాం. దుమ్ముగూడెం మండలం లో పామాయిల్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు



చేస్తాం. దేశం లో పామాయిల్ ఎక్కడ పండుతుంది అంటే తెలంగాణ రాష్ట్రం లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పండుతుంది అని నిరూపిస్తం. రాముల వారి కళ్యాణానికి రెండవ బ్రిడ్జి పూర్తి చేస్తాం అని చెప్పాం పూర్తి చేశాం. కరకట్ట కూడా ఈ వర్షాకాలం కల్లా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. 2 లక్షల రుణ మాఫీ వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం రోజు లోపు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం. రైతు నష్ట పోతే ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చర్యలు చేపడతాం అని మాట ఇస్తున్న ప్రతి రైతు కి ప్రతీ పంటకి నష్ట పోతే ఇన్సూరెన్స్ వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.
నిన్న మొన్న వచ్చిన గాలి దుమ్ముకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేలు నష్టపరిహారం ఇస్తం. రాహుల్ గాంధీ ఇచ్చిన రైతు డిక్లరేషన్ ,ప్రియాంక గాంధీ ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అన్ని ఏర్పడాలి ప్రజలకి యువతి కి రావాలి అంటే కాంగ్రెస్ కేంద్రం లో రావాలి. మెజారిటీ పార్లమెంట్ సభ్యులను మనం గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం పై కేంద్రం లో వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారిస్తుంది. భద్రాచలం రాముల వారి దృష్టి బలరాం నాయక్ పై ఉంటే బలరాం నాయక్ బాహుబలి గా మారుతాడు. పనులు కాకపోతే ఎమ్మెల్యే తెల్లం నీ గల్లా పట్టు కొండి లేక పోతే నన్ను నిలదీయండి. కేంద్రం లో రానున్నది కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గా బలరాం నాయక్ భారీ మెజారిటీ తో గెలుస్తున్నారు. మావోయిస్టులు చంపుతం అని బెదిరించారు. ప్రజల కోసం చావడానికి అయిన సిద్ధమే అని చెప్పాం. అన్ని పార్టీలు ఏకమై గెలిపించే వ్యక్తి బలరాం నాయక్ రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు. వేసి బలరాం నాయక్ నీ గెలిపించండి అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు వీరయ్య ,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్,చింతిరియాల రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహోమం"

పాల్వంచ, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి :
మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ





కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) లో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి జి.సుదర్శన్ ఆదేశాల మేరకు మంగళవారం దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో వైభవంగా "చండీహోమం" నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 9 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516/ రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. చండీహోమం అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేశారు. అనంతరం చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించారు. ఈ హోమంలో దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

బూర్గంపహాడ్, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:
ప్రాథమిక ఉన్నత పాఠశాల సోంపల్లి నందు గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులచే వారి తల్లిదండ్రుల పాదాలను పువ్వులతో



పాదపూజను నిర్వహించి అనంతరం పరీక్షల ప్రగతి పత్రములను అందించడం జరిగింది. అనంతరం గురుకులం సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులకు సన్మానించడం జరిగింది. బాగి వెంకట్ రావు విద్యార్థులకు కేకు, స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ కేవీ గాదే నర్సి రెడ్డి , బాగి వెంకట్రావు ఏఏ,పిసి చైర్ పర్సన్ అనిత ,మీడియా ప్రతినిది వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అరుణోదయ మెరిట్ స్కూల్లో అన్యువల్ డే సెలబ్రేషన్స్

పెనుబల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని వియం బంజర గ్రామంలో అరుణోదయ మెరిట్ స్కూల్ నందు మంగళవారం అన్యువల్





డే సెలబ్రేషన్స్ పాఠశాల యాజమన్యం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్కూలు ఆవరణంలో కరస్పాండెంట్స్ శ్రీను, శంకర్, ప్రిన్సిపల్ వి.వి.వి ప్రసాద్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తమ అద్వితీయ ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ అర్థవంతమైన నృత్యాలు, నాటకాలు ప్రదర్శించి వివిధ రకాల వేషధారణలతో పాఠశాలలో పండగ వాతావరణాన్ని నెలకొల్పారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ చదువుతో పాటుగా విద్యార్థులు సాంకేతిక రంగంలో అద్భుతమైన అవకాశాలు సాధించాలని అందుకు తమ వంతు కృషి తప్పక ఉంటుందని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి అరుణోదయ మెరిట్ స్కూల్ వేదికగా ఉంటుందని తెలిపారు. ఇందుకు గాను తల్లిదండ్రుల ప్రోత్సాహం స్కూల్ పై ఎల్లవేళలా ఉండాలని కోరారు. పాఠశాల అభివృద్ధి పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న స్కూలు యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్స్, టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఐటిడిఏపీఓ : ప్రతీక్ జైన్

బూర్గంపాడు, ఏప్రిల్ 23, ప్రజాజ్యోతి:
ప్రతి ప్రాణకోటికి ఆహారంతో పాటు మంచి నీరు అనేది తప్పనిసరి




అని,ఎండలు ముదురుతున్నందున ప్రజలు వారి అవసరాల నిమిత్తము ఇంటి నుండి బయటకు వచ్చినప్పుడు వారి యొక్క దాహార్తిని తీర్చడానికి ఇటువంటి చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు సారపాక లోని మెయిన్ సెంటర్ లో ఐటీసీ మరియు సారపాక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి మొదలుకొని వయసొచ్చిన వృద్ధుల వరకు ఇతర పనులు నిమిత్తం ఎండను సైతం లెక్కచేయకుండా బయటికి వస్తుంటారని, ఒకానొక సమయంలో మంచినీరు ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని వారి యొక్క దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రాలు ఉపయోగపడతాయని, సారపాక పారిశ్రామిక ప్రాంతమని ఎక్కువ శాతం ప్రజలు తప్పనిసరిగా ఇతర పనుల నిమిత్తం వస్తుంటారని, ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతిరోజు చలివేంద్రంలో మంచినీరు అందుబాటులో ఉండేలా గ్రామపంచాయతీ ఈవో ప్రత్యేక బాధ్యత తీసుకొని, వారి యొక్క సిబ్బందిని చలివేంద్రాన్ని సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలని దాహం తీర్చుకోడానికి వచ్చే ప్రజలకు మాత్రం తప్పనిసరిగా స్వచ్ఛమైన చల్లటి మంచినీరు అందించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ తరఫున చెంగల్ రావు, జి పి ఈవో మహేష్ ,రోటరీ ఇన్ భద్రాద్రి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి రైతులు వర్షపు నీటిని నిలువ చేసుకోవాలి ..

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.

భద్రాచలం, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి.
ఆదివాసి గిరిజన గ్రామాలలోని రైతులు మరియు గిరిజనులు వర్షపు నీటిని నిలువ చేసుకోవడం వలన వేసవిలో భూగర్భ జలాలు ఇంకిపోయిన నిలువ ఉంచిన నీటితో వివిధ రకాల పంటలతో పాటు,పెరటి తోటలను కూడా పెంచుకొని జీవనాధారం పెంపొందించుకోవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి



ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో భారత రూరల్ లవ్లీ వుడ్ ఫౌండేషన్ ద్వారా ఈజీఎస్ ద్వారా గిరిజనులకు ఉపయోగపడే వివిధ రకాల వనరులపై ఓరియంటేషన్ శిక్షణ అందించారు. ఈ యొక్క ఓరియంటేషన్ శిక్షణను భారత రూరల్ లవ్లీ వుడ్ ఫౌండేషన్ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీలు, మరియు ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టిఏలకు అందిస్తున్న తీరును ఆయన వారితో కూర్చొని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా చత్తీస్గడ్ రాష్ట్రంలో దాదాపు లక్ష కుటుంబాలు పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని ఆర్థికంగా బలోపేతమయ్యారని అన్నారు. ఈ శిక్షణ తీసుకున్న ఈ జి ఎస్ సిబ్బంది దుమ్ముగూడెం మండలంలోని కొత్తూరు, పెద్ద కమలాపూర్ ,దబ్బ నూతల ,జన్నెలగూడెం, మంగ వాయి బడవ గ్రామాలలోని గిరిజన రైతులకు ఈజీఎస్ ద్వారా చెక్ డ్యాముల నిర్మాణం, కెనాల్ ,పెరుకులేషన్ థాంక్స్, పనులు చేయించడం ద్వారా వర్షపు నీటిని నిలువ చేయవచ్చని, నిలువచేసిన నీటితో ఏర్పాటు చేసుకున్న పెర్కులేషన్ ట్యాంకులు చెక్ డ్యామ్లలో చేపల పెంపకం అదేవిధంగా కూరగాయలు పండించడం, మామిడి తోటలు వేసి ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఎస్ సురేష్ బాబు డిటిఆర్వైఎఫ్ఆర్ శ్రీనివాస్ ఎఫ్డిసి అశోక్ కుమార్ కొండరెడ్ల అధికారి నరేష్ డిఎస్ఓ ప్రభాకర్ రావు భారత రూరల్ లవ్లీ వుడ్ బృందం సభ్యులు సుమిత్ రాయి అరవింద్ మధు సూధన్ తివారి ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత కమలాపురంలో ముగిసిన నాభి శిల, ధ్వజస్తంభం పూజ, ముత్యాలమ్మ ఆంజనేయస్వామి ప్రతిష్ట కార్యక్రమాలు

## భారీగా తరలివచ్చిన భక్తులు, ప్రజలు

కారేపల్లి,ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట, ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట, ఆంజనేయస్వామి, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు మహా పూర్ణావతి తో సోమవారం సాయంత్రం వరకు కనుల పండగగా అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. గ్రామంలో శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి నాభి శిల (బొడ్రాయి), మక్తకేశ్వరి, ముత్యాలమ్మ, రణపోతురాజుల స్థిర యంత్ర ప్రాణ ప్రతిష్ట చేపట్టేందుకు గ్రామ పెద్దలు నిర్ణయించారు. గత మూడు రోజులుగా ఈ కార్యక్రమాలకు అంకురార్పణ చేశారు, గ్రామమంతా భక్తి భావంతో దద్దరిల్లింది. చల్లా శ్రీరామ శాస్త్రి ఆధ్వర్యంలో కే సాయికుమార్ శర్మ పూజారుల బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. సోమవారం విగ్రహమూర్తులకు పంచామృత స్థానాలు, యంత్ర ప్రాణ ప్రతిష్ట, జపం శ్రీ రుద్ర నమక చమక హోమం, బొడ్రాయి, ముత్యాలమ్మ మూర్తులకు సంబంధించిన హోమం, బీజన్ వ్యాస ధాతున్యాస, గర్తన్యాస యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్ట స్థాపనలు, విగ్రహమూర్తులకు నేత్రో సమ్మేళనం ధేను దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన కోటి అప్పారావు సరస్వతి, కోటికిరణ్ అనురాధ, తాళ్లూరి రాంప్రసాద్ రజిని, డాక్టర్ మల్లెల వెంకటేశ్వర్లు దంపతులతో పాటు, గ్రామంలోని దంపతులు పెద్ద ఎత్తున పూర్ణాహుతి హోమ, పూజా కార్యక్రమాలలో పాల్గొని పూర్ణహుతిని నిర్వహించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాత తాళ్లూరి రాంప్రసాద్ రజిని లు ఏర్పాటు చేయగా డాక్టర్ మల్లెల వెంకటేశ్వర్లు, కోటి అప్పారావు,గుగ్లోత్ పద్మ మంగ్య నాయక్ ప్రారంభించారు. దాతల









సహకారంతో భూదేవి విగ్రహాలను వితరణగా అందజేశారు. సాయంత్రం బలిహరణ, అష్టదిగ్బంధనం అనంతరం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నియమనిష్టలతో నిర్వహించారు. గ్రామమంతా ఆడపడుచులతో, బంధుమిత్రులతో, భక్తి భావంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పూజారులు చల్లా రామశాస్త్రి సాయికుమార్ శర్మతో పాటు అర్చకుల బృందం కార్యక్రమాలను నిర్వహించారు.

# పలు కుటుంబాలకు షేక్ గౌసుద్దీన్ ఆర్థిక సాయం

కారేపల్లి,ఏప్రిల్23, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన బట్టు చంద్రకళ,భరత్ నగర్ కాలనీ మైప వీరయ్య,దాసరి భద్రయ్యహాకుటుంబాలకి మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం కొంత ఆర్థిక సాయాన్ని



అందజేశారు. ఆదివారం సాయంత్రం కురిసిన ఆకస్మిక భారీ తుఫాను ప్రభావంతో బట్టు చంద్రకళ ఇంటి పైకప్పు కూలిపోవడంతో ఇంట్లోని సామాగ్రి మొత్తం తడిసి ముద్దయినాయి. మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,ఆర్థిక పరిస్థితి సరిగా లేని ఆ కుటుంబాలకి గౌసుద్దిన్ ఆర్థిక సాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో డోమ్మేన రవీందర్,ఎండి కలియుల్లా ఖాన్,సోమందుల నాగరాజు, సావిత్రి, సమ్మయ్య, వెంకన్న, నాగేశ్వరరావు, ముత్తయ్య, వినోద్, బాలకృష్ణ, భద్రయ్య, ఫిరోజ్,అబ్దుల్ వాహెబ్,ముస్తాక్ సోను,మోసిన్,షేక్ సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా కలెక్టర్ ఎన్నికల సమన్వయం కోసం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు మరియు పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి
స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏలూరు జిల్లా కలెక్టర్ వి. ప్రసన్న వెంకటేష్, ఎన్నికల్లో సమన్వయం కోసం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఏలూరు జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమీషనర్, ఎస్పీలతో ఏర్పాటుచేసిన జూమ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చెక్ పోస్టుల ద్వారా 24 గంటలు క్రియాశీలకంగా నిఘా ఉంచాలన్నారు. సమాచారం పరస్పరం ఇచ్చిపుచ్చుకోవాలన్నారు.



సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో 12 మిర్రర్ చెక్ పోస్టుల ఏర్పాటుచేశామన్నారు. డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. పీఆర్, ఆర్ అండ్ బి రహదారులు 60 ఉన్నట్లు, చెక్ పోస్టులు లేని చోట స్థానిక పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల తనిఖీలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తూ, ఏలూరులో ఓటు, ఏలూరులో పనిచేస్తూ, ఖమ్మం జిల్లాలో ఓటు కలిగిన వారు ఉన్నారని, ఇప్పటికి ఫారం-8 ద్వారా ఓటు బదిలీకి చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. రెండు చోట్లా ఓటు ఉన్నవారు, ఒకేచోట ఓటు వేసేలా, పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. ఓటు వేసేప్పుడు



ఇండిబుల్ ఇంక్ వెంటనే తుడుచుకోనీకుండా, పోలింగ్ కేంద్రంలో చర్యలు తీసుకుంటే, తిరిగి ఓటు వేయుటకు ఆస్కారం ఉండదని ఆయన అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఈ నెల 25 నుండి చేపట్టనున్నట్లు, పంపిణీ అనంతరం ఏఎస్డి జాబితా పరస్పరం షేర్ చేసుకొని, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ జూమ్ సమావేశంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఆర్టీవో ఆఫ్రీన్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిఎస్టీ, ఐటి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమండవలో నిల్వచేసిన ఇసుక సీజ్

ముదిగొండ ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి)
మండలపరిధిలో పెద్దమండవలో కొందరు మున్నేరులో నుండి ఇసుక తోడేస్తూ అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను మంగళవారం టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. ఇసుక అక్రమదారులు ట్రాక్టర్లతో రవాణా చేస్తూ,ఇండ్ల మధ్యనే భారీగా డంపు చేసి ఇసుక అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారు.



# మే 7వరకు కస్టడీ

మొదటిపేజీ తరువాయి..

జరిగిందని, సెక్షన్ 19కి అనుగుణంగా జరిగినట్లు ఈడీ తరపు న్యాయవాది వివరించారు. కవితను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 సెప్టెంబర్ 26న ఈడీ తదుపరి 10 రోజులు సమన్లు ఇవ్వబోమని అండర్ టేకింగ్ ఇచ్చింది. మార్చి 15న సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్టు చేశాం. తనపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను మార్చి 19న ఆమె ఉపసంహరించుకున్నారు. కవితకు వ్యతిరేకంగా శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ వాంగ్మూలాలు ఇచ్చారు. కవితను సూర్యాస్తమయం లోపే అదుపులోకి తీసుకున్నాం. కవిత అరెస్టు సాయంత్రం 5.20గంటలకు జరిగింది.కవిత అరెస్టు రోజు హైదరాబాద్‌లో సూర్యాస్తమయం సాయంత్రం 6.26గంటలకు అయ్యింది. ఇండోస్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పి÷-ల్లై ఉన్నారు. అరెస్టుకు గల కారణాలు చెప్పి కవిత సంతకం తీసుకున్నాం. అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టులో హాజరుపరిచాం. సౌత్‌గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు' అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఈడీ వాదనలు పూర్తయిన తర్వాత కవిత తరఫు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా పెనుసంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత .. ఇప్పట్లో జైలునుంచి బయటికి వచ్చే పరిస్థితులు మాత్రం అస్సలు కనిపించట్లేదు. జైలు నుంచి బయటికి రావడానికి బెయిల్ కోసం కవిత చేస్తున్న విశ్వప్రయత్నాలన్నీ విఫలం అవుతున్నాయ్.! ఎందుకంటే.. ఈ కేసులో కవిత పాత్ర కీలకంగా ఉందని.. ఈడీ, సీబీఐ బలమైన ఆధారాలు చూపిస్తుండటంతో కోర్టుల్లో వరుస షాక్‌లు తగులుతున్నాయి. మంగళవారం నాటితో సీబీఐ, ఈడీ కస్టడీ ముగియడంతో.. ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచి.. మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరగా కోర్టు అనుమతిచ్చింది. మే-7 తారీఖు వరకు కవిత కస్టడీలోనే ఉండనున్నారు. కోర్టు ఆదేశాల మేరకు కవితను మళ్లీ తీహార్ జైలుకు సీబీఐ అధికారులు తరలించారు. కాగా.. ఈసారి కవిత విషయంలో ఎలాంటి కొత్త విషయాలను ఈడీ, సీబీఐ అధికారులు జతచేయలేదు. మరోవైపు.. కవిత కస్టడీ అవసరం లేదంటూ ఆమె తరపు లాయర్ వాదించినప్పటికీ.. సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని, కేసు విచారణ పురోగతిపై ప్రభావం ఉంటుందని కాబట్టి మళ్లీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ న్యాయవాది కోరారు. ఈ వాదనల అనంతరం కేసు దర్యాప్తు పురోగతిని ఈడీ అధికారులు కోర్టుకు అందజేశారు. 60 రోజుల్లో కవిత అరెస్ట్‌పై త్వరలోనే చార్జిషీట్ సమర్పిస్తామని కోర్టుకు ఈడీ తెలిపింది. సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజునుంచి ఆరోపిస్తున్నారన్న విషయాన్ని మరోసారి కవిత లాయర్ కోర్టుకు వివరించారు. ఈడీ, సీబీఐ అధికారులు చెప్పినవే చెబుతూ చెబుతున్నారని.. కొత్త చెప్పిందేమీ లేదని కవిత లాయర్ న్యాయ మూర్తికి చెప్పారు. ఇలా ఇరువురి వాదనలు విన్న తర్వాత కవితను కస్టడీ ఇవ్వడం జరిగింది. కవిత తరపున న్యాయవాది నితేష్ రానా వాదనలు వినిపించగా... ఈడీ తరపున లాయర్ జోయబ్ హుస్సేన్ వినిపించారు. ఈడీ వాదనల అనంతరం ఈ కేసుపై విచారణను కోర్టు బుధవారం వాయిదా వేసింది. రేపు కూడా వాదనలు కొనసాగనున్నాయి. ఈడీ వాదనల అనంతరం కవిత తరపు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు. కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ ఉపసంహరించుకున్నారంటేనే అర్థం అవుతుంది.. అరెస్ట్ చట్ట విరుద్ధంగా జరిగిందని. కవితకు వ్యతిరేకంగా శరత్, మాగుంట, శ్రీనివాసులు రెడ్డి రాఘవ,బుచ్చిబాబు వాంగ్మూలాలు ఇచ్చారు. మాగుంట శ్రీనివాస్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా కవితను అరెస్ట్ చేశాము. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరుణ్ పిళ్లై కవిత బినామీగా వ్యవహరించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇవ్వొద్దు. అరెస్ట్‌కు గల కారణాలపై కవిత సంతకం తీసుకున్నాం. గంటల్లో కవితను కోర్టు ముందు హాజరుపరిచాం. కవితను అరెస్ట్ చేయమని ఎలాంటి అండర్ టేకింగ్ ఇవ్వలేదు. కవిత అరెస్ట్ సందర్భంగా ట్రాన్సిట్ ఆర్డర్ అవసరం లేదు. ఈడీ జాతీయ దర్యాప్తు సంస్థ దీనికి దేశమంతా పరిధి ఉంది. పీఎంఎల్ఏ చట్టం కనుక అరెస్ట్‌కు ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదు. ఇండో స్పిరిట్స్ కంపెనీలో కవిత బినామిగా అరుణ్ పిళ్లై ఉన్నారు. ఇండో స్పిరిట్స్‌లో కవితకు 32 శాతం వాటా ఉంది. సౌత్ గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామిగా ఉన్నారు. దినేష్ అరోరా విచారణ సందర్భంగా అనేక అంశాలను వెల్లడించారు.

# ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

మీరు నాకు అండగా నిలబడితే ఐదేళ్లలో వందేళ్ళ అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. 16 వేల కోట్లతో మిగులు నిధులతో తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ చేతుల్లో అప్పగిస్తే నేను సీఎం అయ్యాక 3900 కోట్ల లోటు బడ్జెట్ తో అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచం తలకిందులైన , హనుమాన్ జయంతి రోజున,బావాజీ మీద ఒట్టేసి చెప్తున్నా .., 15 ఆగస్టు లోపుగా రైతు రుణమాఫీ చేయడం పక్కా అని హామీ ఇచ్చారు. రైతు రుణమాఫీ పక్క చేస్తే కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారని సవాల్ విసిరారు. ప్రజలకు సక్రమమైన పరిపాలన అందించని కెసిఆర్ ఫామ్ హౌస్ లో ఉంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నష్టం కలిగే విధంగా విధ్వంసం సృష్టించాడని ఆరోపించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏనాడు ప్రచారానికి రాని నన్ను 33 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించి ఈ ప్రాంతం ప్రజలు నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చారని కొనియాడారు. ఎంపీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గానికి ఐదు మారులు రావడం జరిగిందని, బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలో దెబ్బతీసేందుకు కొడంగల్ నియోజకవర్గం లో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం కడుపుని బిజెపి పార్టీని నమ్మొద్దన్నారు. బిజెపి తరఫున బరిలో ఉన్న డీకే అరుణమ్మ. ఆ పార్టీలో జాతీయస్థాయి పదవిలో ఉంటూ పాలమూరు రంగారెడ్డి పథకానికి ఎందుకు జాతీయ హోదా తీసుకురాలేకపోయిందని నిలదీశారు.. ఈ ప్రాంతం బిడ్డనినని చెప్పుకునే అరుణమ్మ పాలమూరు రంగారెడ్డి పథకాన్న, కృష్ణ బివికారాబాద్ రైల్వే లైన్, కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని, అడ్డుకుందని ఆరోపించారు.నియోజకవర్గంలో ఐదు మండలాలకు





చెందిన ప్రధాన రహదారుల విస్తరణను, కొడంగల్ హైదరాబాద్ రహదారిలో మన్నెగూడ నుంచి హైదరాబాద్ వరకు ఎందుకు పూర్తి చేయలేక పోయింది అన్నారు. గత పది ఏళ్లుగా మోడీ ప్రభుత్వం అధికారంలో ఉండగా జాతీయస్థాయిలో ఈ పథకాల అమలు ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు. పాలమూరు బిడ్డగా అంటూనే పాలమూరులో చేపట్టే అభివృద్ధి పథకాలకు అరుణమ్మ అడ్డుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు జిల్లాలో ఎవరు శత్రువులు, అభ్యర్థులు ఎవరు లేరని , జిల్లా అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా ఉంటూ అభివృద్ధి చేసుకుందామని సూచించారు. రాష్ట్ర చరిత్రలో ఈ ప్రాంతం నుంచి సీఎం పదవి అవకాశం రావడం అదృష్టమని ఈ అవకాశాన్ని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి వస్తూ అభివృద్ధిలో దూసుకుపోదామని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్ మనోహర్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి, నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు,, ఎంపీపీలు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

## మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 23, (ప్రజా జ్యోతి) బిఆర్ఎస్ పార్టీ ఎంపీ ఆదివాసి అభ్యర్థిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలు మాజీ మంత్రి జోగు రామన్న తీవ్రంగా ఖండిం చారు. పార్లమెంట్ ఎన్నికల్లో త మను గెలిపిస్తే పథకాలు సక్ర మంగా అమలవుతాయంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఎన్నికల ని బంధ నలను అతిక్రమించడ మేనని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు లు, మాజీ మంత్రి జోగు రామ న్న అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే పలు పథకా లు అమ లు చేస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం పార్లమెం ట్ లో గెలిపిస్తేనే వాటిని అమ లు చేస్తామని మాట మార్చడం వారి చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. స్థానిక పార్టీ కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొ న్న ఆయన ముఖ్యమంత్రి వ్యా ఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆదివాసి అభ్యర్థిని అవమాన పరిచే విధంగా పరుష పదజా లాన్ని వాడారని, వెంటనే ఆది వాసి సమాజానికి ముఖ్య మం త్రి క్షమాపనలు చెప్పాలని ఈ సందర్భంగా జోగురామన్న డి మాండ్ చేశారు. జిల్లా కేంద్రం లోనే జరిగిన సభలో ప్రధాని నరేంద్ర మోడీని బడేభాయ్ అంటూ సంభోధించిన వ్యక్తి ఎన్నికల వేళ విమర్శలు చేయ డం దేనికి నిదర్శనమని ప్రశ్నిం చారు. ముఖ్యమంత్రి లోపల బీజే పీ, బయట కాంగ్రెస్ అన్న విషయం జన జాతర సభతో స్పష్టమయిందని అన్నారు. ప్ర భుత్వాన్ని పడగొడతారంటూ మాజీ సిఎం కెసిఆర్ పై విమర్శ



లు చేస్తున్నారన్న ఆయన ప్రభు త్వం కూలుతుందన్న అభద్రత భావంతోనే అనవసర వ్యాఖ్య లు చేస్తున్నారని అన్నారు.రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయం, రైతు కూలీలకు ఆర్థిక సహా యం, నాలుగు వేల పెన్షన్, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి హామీలను బుట్టదాఖలు చేశారని మండి పడ్డారు. హామీలను ఎందుకు అమలు చేయడం లేదో ప్రజల కు చెప్పాల్సిన బాధ్యత సిఎం పై ఉందని అన్నారు. పార్లమెం ట్ ఎన్నికల్లో గెలిపిస్తేనే హామీల ను అమలు చేస్తామంటూ ఓట ర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యాఖ్యలు చేశారని, ఈ విషయమై అధికారులకు ఫిర్యా దు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోంద న్న విషయం గ్రహించే ప్రజలు సై తం అనుకున్న సంఖ్యలో సభ కు హాజరు కాలేదని, ముందుగా నే ఓటమిని గ్రహించి కెసిఆర్ పై విమర్శలు చేస్తున్నారని దు య్యబట్టారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఎంపీ అభ్యర్థి ని అవమానించే విధంగా వ్యా ఖ్యలు చేశారని అన్నారు. ఇంద్ర వేల్లిలో అమాయక ఆదివాసిల ను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే పొట్టన పెట్టుకుందని, ప్రస్తుతం ఇంద్రవేల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తామని మాయమాటలు చెప్తున్నారని ధ్వజమెత్తారు. ముందుగా ఎందరు బలయ్యా రో వారి కుటుంబాలకు క్షమా పణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి దుర హంకారానికి ప్రజలు ఓటు ద్వా రానే బుద్ధి చెప్తారని స్పష్టం చే శారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సిసిఐ, ఎయిర్ పోర్ట్, రైల్వే లైన్ వంటి అంశాలను విస్మరించి ప్రస్తుతం గత బీఆర్ ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. సిసిఐ ని ప్ర భుత్వం తరపున నడిపిస్తామ ని తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ముందుకు వస్తే ప్రై వేటుకు అప్పచేస్తామని సిఎం వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నా రు. ఆదివాసి గూడాలు, తండా ల్లో కనీస సౌకర్యాలు కల్పించిన ఘనత తమ బిఆర్ఎస్ ప్రభు త్వానిదేనని, ఈ విషయమై ఆయా ప్రాంతాల్లో పర్యటించేం దుకు సైతం సిద్ధమని సవాల్ విసిరారు. త్వరలోనే మాజీ సి ఎం కెసిఆర్ బస్సు యాత్రలు, బహిరంగ సభలు ప్రారంభం కానున్నాయని, ఊరు వాడా బీఆర్ఎస్ కు ప్రజల నుండి బ్ర హ్మరథం లభిస్తోందని అన్నా రు. ఈ సమావేశంలో ఇజ్జగిరి నారాయణ,యూనిస్ అక్బాని, సాజితోద్దీన్, యాసం నర్సింగ రావు, సలీం పాషా, భూమన్న, పర్వీన్, తదితరులు పాల్గొన్నా రు.

# క్షమాపణ.. మీ ప్రకటనల పరిమాణంలో ఉందా?

మొదటిపేజీ తరువాయి..

సుప్రీం కోర్టులో విచారణ సందర్భంగా పతంజలి ఆయుర్వేద్, 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు ప్రచురించామని, కోర్టు పట్ల తమకు అత్యంత గౌరవం ఉందని, తమ తప్పులు పునరావృతం కాబోవని పేర్కొంది. పతంజలి వార్తాపత్రికలలో పెట్టిన క్షమాపణ పరిమాణం దాని ఉత్పత్తులకు సంబంధించిన పూర్తి పేజీ ప్రకటనలను పోలి ఉందా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రకటనలో, "మా న్యాయవాదులు సుప్రీంకోర్టులో ప్రకటన చేసిన తర్వాత కూడా ప్రకటనలను ప్రచురించడం, విలేకరుల సమావేశం నిర్వహించడం తప్పు" అని పతంజలి క్షమాపణలు కోరింది. పతంజలి ప్రకటనల కోసం రూ. 10 లక్షలు ఖర్చయిందని సుప్రీంకోర్టులో పేర్కొంది. సుప్రీంకోర్టు విచారణకు ముందు వారం రోజుల తర్వాత ఎందుకు క్షమాపణలు చెప్పారని జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. "క్షమాపణ మీ ప్రకటనల పరిమాణంలోనే ఉందా?" జస్టిస్ హిమా కోహ్లి అన్నారు. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు.ఇతర ఎఫ్ఎంసీజీలు కూడా తప్పుదోవ పట్టించే ప్రకటనలను ప్రచురిస్తున్నాయని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది ముఖ్యంగా చిన్నారులు, పాఠశాలలకు వెళ్లే పిల్లలు, సీనియర్ సిటిజన్లు.. వారి ఉత్పత్తులను వినియోగిస్తున్న వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని అని జస్టిస్ హిమా కోహ్లి అన్నారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ యాక్ట్ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలించాలని ఈ కేసులో వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖను అభ్యర్థించాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. గతంలో రామ్‌దేవ్ బాబా, ఎండీ బాలకృష్ణ క్షమాపణలు పరిశీలిస్తామని.. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణలు చెబుతూ ప్రకటనలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే నేడు ఆ కేసుపై విచారణ జరిపింది. అల్లోపతిని, వైద్యులను చులకన చేసే ప్రకటనలు చేస్తోందని పతంజలిపై 2022, ఆగస్టులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ).. సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం గతేడాది నవంబర్ 21న పతంజలికి వార్నింగ్ ఇచ్చింది. అయినప్పటికీ తీరు మార్చుకోకపోవడంతో ఫిబ్రవరి 27న పతంజలి ప్రకటనలపై నిషేధం విధించింది.

## మానేరు వాగుపై వంతెన నిర్మాణంలో

# లోపాలు

మొదటిపేజీ తరువాయి..

దూరం తగ్గించేందుకు వాగుపై ఈ వంతెన నిర్మిస్తున్నారు. 2016లో ఆగస్టులో రూ.49 కోట్లతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభం కాగా.. మధ్యలో గుత్తేదారులు మారడం, నిధుల లేకపోవడం వంటి కారణాలతో బ్రిడ్జ్ నిర్మాణం ఆలస్యమవుతూ వస్తోంది. ఈ క్రమంలో తొమ్మిదేళ్లు గడిచినా బ్రిడ్జ్ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటివరకూ 50 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. ప్రస్తుతం అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక మార్గంలో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో వంతెన కూలడంతో పెను ప్రమాదం తప్పింది. వంతెన కూలడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని ఆ వైపు రాకపోకలు నియంత్రించారు. పగటివేళ వంతెన కూలుంటే ప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో వంతెన నాణ్యతపై విమర్శలు వస్తున్నాయి. పిల్లర్లు, గట్టర్లకు మధ్య బ్యాలెన్సింగ్ కోసం పెట్టిన చెక్కలు చెదలు పట్టడంతో గట్టర్లు ఓ వైపు



వంగినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల బ్యాలెన్స్ తప్పి వంతెన కూలింది.

## మరో రెండేళ్లలో ఇండియాలో

# బుల్లెట్ ట్రైన్

మొదటిపేజీ తరువాయి..



జరుగుతున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. మొదటి విభాగాన్ని 2026లో ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.భారత్‌లో ప్రారంభం కాబోయే బుల్లెట్ రైలు కోసం వివిధ స్టేషన్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. తొలి దిశను రెండేళ్ల ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అహ్మదాబాద్-ముంబై మార్గంలో పనులు చాలా స్పీడ్‌గా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికే 290 కిలోమీటర్లకు పైగా పనులు పూర్తయ్యాయన్నారు. ఎనిమిది నదులపై వంతెనలు నిర్మించినట్లు చెప్పారు. 12 స్టేషన్లలో పనులు కొనసాగుతున్నాయని%% స్టేషన్లు కూడా బుల్లెట్ ట్రైన్‌కు తగినట్టుగానే నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ పనులు దాదాపు చివరి దిశకు వస్తున్నాయని తెలియజేశారు.బుల్లెట్ రైలు చాలా క్లిష్టమైన ప్రాజెక్ట్ అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పనులు 2017లో ప్రారంభమయ్యాయన్నారు. డిజైన్‌ను పూర్తి చేయడానికి దాదాపు రెండున్నర సంవత్సరాలు పట్టిందని తెలిపారు. ట్రైన్ వేగం చాలా బలంగా ఉంటుంది కాబట్టి అందుకు తగినట్టుగా డిజైన్ రూపకల్పన చేసినట్లుగా చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రతిదీ చాలా జాగ్రత్తగా పరిశీలించి.. పనులు పనులకు శ్రీకారం చుట్టినట్లుగా వివరించారు. కోవిడ్ కారణంగా కొంత ఎదురుదెబ్బ తగలిందని.. అందుకే పనుల విషయంలో కొంత జాప్యం జరిగినట్లుగా తెలిపారు. ఇక మహారాష్ట్రలో ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి నిరాకరించిందని.. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అయిందని ఆరోపించారు. కానీ ఇప్పుడు మాత్రం పనులు చాలా బాగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. బుల్లెట్ రైలు కారిడార్‌లో 21 కిలోమీటర్ల పొడవైన సొరంగం ఉందన్నారు. ఇందులో 7 కిలోమీటర్ల సముద్రగర్భం ఉంటుందని.. సొరంగం యొక్క లోతైన స్థానం 56 మీటర్లు అని తెలిపారు. సొరంగం లోపల బుల్లెట్ రైళ్లు గంటకు 300-320 కి.మీ వేగంతో నడుస్తాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967